Sweken
Technology at your fingertips
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit : www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 176 విశాఖపట్నం, 24 ఏప్రిల్ 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

### ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల

## సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ విషాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని

(మిగతా 2లో)

## వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):-** టీడీపీ ఆఫీస్పై దాడి కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ సీఐడీ కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. వచ్చే నెల 7 వరకు ఆయనకు రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయ స్థానం ఆదేశాలిచ్చింది. దీంతో పోలీసులు ఆయనను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. కాగా సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో కూడా నిన్న వంశీకి ఎస్సీ, ఎస్టీ కోర్టు మే 6 వరకు రిమాండ్ పొడిగించిన విషయం తెలిసిందే.

## ఏపీ టెన్త్ క్లాస్ పరీక్షా ఫలితాల్లో అరుదైన రికార్డు.. 600/600 మార్కులు




**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్‌లో పదవ తరగతి ఫలితాల్లో ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 600కి 600 మార్కులు పొందింది.

దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు స్థానికంగా ఉన్న భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. 600/600 మార్కులు సాధించింది. దీంతో ఆ విద్యార్థినిపై సర్వ త్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మరోవైపు ఎలమంచిలి లోని చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. అదే విధంగా పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రికకు 598 మార్కులు వచ్చాయి. దీంతో ఆమెను కూడా హెచ్‌ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

**ఏపీ టెన్త్ ఫలితాలు.. బాలికలదే పైచేయి**

ఈ ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 4,98,585 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదు కాగా... పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. అలానే ఏపీలోని 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవ్వగా.. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది.



## ఏపీలో 39 మండలాల్లో తీవ్ర వడగాలులు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఏపీ రాష్ట్రంలోని 39 మండలాల్లో తీవ్ర వడగాలులు, 21 మండలాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. విజయనగరం 17, మన్యం 13, శ్రీకాకుళం 7, అల్లూరి జిల్లాలోని 2 మండలాల్లో తీవ్ర వడగాలులు వీస్తాయని అంచనా వేసింది. అలాగే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పహల్గాం ఉగ్రవాద దాడిపై స్పందించిన విశాఖ ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. అమాయక ప్రజలపై ఇలా దాడి చేయడం అమానుషమని, ఈ విధమైన హింసను ఏ రూపంలోనూ అంగీకరించలేమని ఆయన అన్నారు.

ఈ దాడిలో పాండురంగపురం, విశాఖపట్నంకు చెందిన శ్రీ జెఎస్ చంద్రమౌళి గారు ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసి ఎంతో బాధ కలిగిందని ఎంపీ తెలిపారు.

"ఈ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన అన్నారు.

ఇటువంటి ఉగ్రవాద చర్యలకు సమాజంలో చోటు ఉండదని, దేశ భద్రత కోసం ప్రభుత్వం దృఢంగా స్పందించాలన్నారు.

## తొలిసారిగా లక్షా 70వేల కోట్లు దాటిన గ్రామీణ పరిశ్రమల ఆదాయం

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కొత్త రికార్డును సృష్టించిన కేవీఐసీ (ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్)



**విజయవాడ, (పీఐబీ):** స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా రూ.లక్షా 70 వేల కోట్లు దాటిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక గణాంకాలను విడుదల చేసిన కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ గత 11 ఏళ్లలో 347% వృద్ధితో ఉత్పత్తి నాలుగు రెట్లు 447% వృద్ధితో అమ్మకాలు అయిదు రెట్లు పెరుగుదల 11 ఏళ్లలో ఉపాధి కల్పనలో 49.23 శాతం పెరుగుదలతో చరిత్రాత్మక రికార్డు.1.94 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోన్న కేవీఐసీ తొలిసారిగా రికార్డు స్థాయిలో రూ. 110.01 కోట్లకు చేరుకున్న ఢిల్లీ ఖాదీ గ్రామోద్యోగ్ భవన్ ఆదాయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో కేవీఐసీకి సంబంధించిన పథకాలు, సాధించిన విజయాలు వికసిత్ భారత్‌కు బలమైన పునాదిని ఏర్పాటు చేశాయి.

**మనోజ్ కుమార్,చైర్మన్, కేవీఐసీ**

దేశంలో స్వావలంబన స్ఫూర్తిని పెంపొందించే ఖాదీ, గ్రామీణ పరిశ్రమల రంగం గత 11 సంవత్సరాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) మార్గదర్శకత్వంలో కొత్త శిఖరాలను తాకడమే కాకుండా కోట్లాది మంది గ్రామీణుల జీవితాల్లో కొత్త వెలుగులను తీసుకొచ్చింది.పూజ్య బాపూజీ ఘన వారసత్వమైన ఖాదీ ఇప్పుడు కేవలం వస్త్రాలకు సంబంధించింది మాత్రమే కాదు.ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్‌కు చిహ్నంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన తాత్కాలిక గణాంకాలను సోమవారం ఢిల్లీ రాజ్‌ఘాట్‌లో ఉన్న కార్యాలయంలో కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి, అమ్మకాలు, నూతన ఉపాధి కల్పనలో కేవీఐసీ కొత్త రికార్డును నెలకొల్పిందని ఆయన తెలిపారు.గత 11 ఏళ్లలో అమ్మకాల్లో 447 శాతం, ఉత్పత్తిలో 347 శాతం, ఉపాధి కల్పనలో 49.23 శాతం వృద్ధి నమోదైంది. 2013-14తో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో 399.69 శాతం, ఉత్పత్తిలో 314.79 శాతం పెరుగుదల నమోదైంది. 2047 నాటికి 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడానికి, భారతదేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి కేవీఐసీ కనబరిచిన ఈ అద్భుతమైన పనితీరు గణనీయంగా దోహదం చేసిందని చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ అన్నారు.ఈ చారిత్రాత్మక విజయానికి పూజనీయమైన బాపూజీ స్ఫూర్తి, ప్రధాన

(మిగతా 2లో)

## ఉగ్రదాడికి త్వరలో గట్టిబదులిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని..ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు.

కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

## శంకర్ ఫౌండేషన్‌కు ఐనాక్స్ ఎయిర్ ప్రొడక్ట్స్ విజన్ సిస్టమ్ బహుకరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** భారతదేశంలో పారిశ్రామిక, వైద్య వాయువుల తయారీలో అగ్రగామి సంస్థ ఐనాక్స్ ఎయిర్ ప్రొడక్ట్స్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) చొరవలో మొత్తం రూ.87 లక్షల విలువలో భాగంగా రూ.50 లక్షల ఆర్థిక సహాయంతో ఆల్కాన్ కాన్ స్టలేషన్ విజన్ సిస్టమ్ను ఉదారంగా శంకర్ ఫౌండేషన్ కు విరాళంగా ఇచ్చింది అని డిజిఎం (పి ఆర్ ) కె బంగారు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరికరాన్ని నాయుడుతోట లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి లో ఈ రోజు ప్రారంబించారు.

విశాఖపట్నం ఐనాక్స్ రీజినల్ సేల్స్ మేనేజర్ శ్రీ ఎస్.వి.ఎస్.రాజు ఈ నూతన సదుపాయాన్ని శంకర్ ఫౌండేషన్ జి.ఎం శ్రీ కె.రాధాకృష్ణన్, రెటీనా విభాగం హెచ్.ఓ.డి.టి.కృష్ణ, డిజిఎం (కార్పొరేట్ రిలేషన్స్) శ్రీ వి.రమేష్ కుమార్, సమక్షంలో ప్రారంభించారు.

శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎ. కృష్ణ కుమార్, ఫౌండేషన్ యొక్క వైద్య మరియు శస్త్రచికిత్సా అత్యాధునిక కంటి పరికరాలను పెంచడంలో ఐనాక్స్ యొక్క నిరంతర మద్దతును ప్రశంసించారు,

ఈ అధునాతన వ్యవస్థలో కనిపించే హైపర్సోనిక్ విట్రెక్టమీ నేత్ర శస్త్రచికిత్సలో కొత్త గీటురాయి ఏర్పరుస్తుంది. సాంప్రదాయ విట్రెక్టమీ వ్యవస్థల మాదిరిగా కాకుండా, ఇది విట్రెక్టమీ ప్రోబ్ను యాక్టివేట్ చేయడానికి అల్ట్రాసోనిక్ శక్తిని ఉపయోగిస్తుంది, దీనితో సకాలంలో చికిత్స అందడానికి, ఆరోగ్యం మెరుగుపడడానికి, రోగి సంతృప్తికి , మొత్తంగా జీవన నాణ్యత పెంపునకు దోహదపడుతుంది.

ఫోటో శీర్షిక: (శ్రీ ఎస్.వి.ఎస్.రాజు (కుడి నుండి రెండవ వ్యక్తి) రీజనల్ సేల్స్ మేనేజర్, ఐనాక్స్, విశాఖపట్నం జిఎం శ్రీ కె.రాధాకృష్ణన్, రెటీనా విభాగం హెచ్.ఓ.డి.డాక్టర్ టి.కృష్ణ, డిజిఎం శ్రీ వి.రమేష్ కుమార్ సమక్షంలో తాజా వ్యవస్థను ప్రారంభించారు.

## సైనిక దుస్తుల్లో ఉగ్రవాదులు

### అసలైన సైనికులు వచ్చినా వణికిపోతున్న బాధితులు

**జమ్మూకాశ్మీర్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు.

ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి..



మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి.

కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని

(మిగతా 2లో)

2nd pages.qxd 4/23/2025 8:52 PM Page 2



## నీవు పాడే పాట.. వినిపించు నేడీవేళ..!



మధురమైన పాటకు ఆచూకి..
జానకి

కోయిలమ్మ కోసం వెతికి వెతికి నువ్వలసిపోతే..
ఇదిగో నా గొంతులో
దాగి ఉందని
గుట్టు చెప్పే ఎలకోకి..
జానకి

సిరిమల్లె పూవల్లె నవ్వు
చిన్నారి పాపల్లె నవ్వు
అనగానే తేనెలు
కురిపిస్తూ నవ్వేలి బహుముఖి..
జానకి..

దివిలోని గంధర్వ గానానికి
భువిలోన ఉనికి..
జానకి..

స్వరాలను నాట్యమాడించే
సరాగాల కేకి..
జానకి..

ఈ దుర్యోధన దుశ్శాసన
దుర్నీతి లోకంలో..
అంటూ నిప్పులు
కురిపించిన చెకుముకి
జానకి

నీలి మేఘాలలో
గాలి కెరటాలలో
నీవు పాడే పాట
వినిపించు నేడీవేళ..
ఇలా దేవగానాన్నే ఇలకు దింపిన మధుర గాయకి..
జానకి..పాటకు సుశీల..

ఆటకు ఎల్లారీశ్వరి..
అల్లరికి జిక్కి..
వల్లరికి రమోలా..
పసిపాప కేరింతకు వసంత..
భక్తికి లీల..
అమ్మాయికి వాణి జయరామ్..
అమాయకత్వానికి జమునారాణి..
ఈ రసాలన్నిటి కలగలుపు..
లేత మామిడి పులుపు..
మధురసం..
అందమైన దరహాసం..
సినిమా పాటల ప్రపంచంలో
చెరిగిపోని లేఖి..
మన జానకి..

**మధుర గాయని జానకి**
**జన్మదిన శుభాకాంక్షలతో..**
**ఎలిశెట్టి సురేష్ కుమార్**
**విజయనగరం**
**9948546286**

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఇకపై ప్రతిరోజూ ప్రత్యేక నిఘా
### రూరల్ సీ ఐ.రేవతమ్మ




**నర్సీపట్నం, టౌన్, (విశాఖ సమాచారమ్):–** గంజాయి అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇకపై ప్రతిరోజూ డ్రోన్ కెమెరా, నార్కోటిక్ డాగ్ ద్వారా తనిఖీలు నిర్వహించడం, అంతేకాక ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ తెలిపారు. నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ పోలీసు సర్కిల్ పరిధిలోని డౌనూరు, ఏటి గైరంపేట, చోద్యం, భీమవరం చెక్ పోస్టుల వద్ద, మరియు గంజాయి తరలించే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో బుధవారం డ్రోన్ కెమెరా, నార్కోటిక్ డాగ్ సహాయంతో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రజల శాంతి యుత జీవనానికి ఆటంకమైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ప్రతిరోజూ డ్రోన్ కెమెరా, మరియు నార్కోటిక్ డాగ్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఏటి గైరంపేట , చోద్యం గ్రామాల్లోనూ, డౌనూరు, భీమవరం గంజాయి చెక్ పోస్ట్ ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

## ప్రశాంత వాతావరణం లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలి

### జిల్లాలో 23 పరీక్ష కేంద్రాల్లో హాజరు కానున్న 9,022 మంది విద్యార్థులు
### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** జిల్లాలో ఈనెల 30వ తేదీ బుధవారం జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో పాలిటెక్నిక్ ప్రవేశ నిర్వహణ ఏర్పాట్లపై ప్రవేశ పరీక్ష సమన్వయ కమిటీతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30 వ తేదీ బుధవారం జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం 9,022 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విరి కోసం జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు జరుగుతుందని కావున విద్యార్థులు పరీక్ష కేంద్రని కి ఉదయం 9 గంటలకే చేరుకోవాలన్నారు. ఈ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని,

నర్సీపట్నం, అనకపల్లి లో 2 ఫ్లయింగ్ స్కాడ్ బృందలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్ష్ షాప్ లు , నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలను నిల్వ ఉంచుటకు గానూ అనకాపల్లి, నర్సీపట్నం పోలీస్ స్టేషన్లలో సేఫ్ కస్టడీ ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి వారికీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ పరీక్షను సమర్దవంతముగా ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష సమన్వయ అధికారి ఐ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎమ్ శాంతి ప్రభ, కలెక్టర్ కార్యాలయం సమన్వయ అధికారి ఎస్ వాసు నాయుడు, కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ 50 లో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిపుత్రులు

### పది ఫలితాల్లో బాలికలదే పై చేయి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ మార్కులను సాధించారు. 50 మంది విద్యార్థుల్లో బాలికలే పై చేయి సాధించారు. గుత్తులపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో 28 బాలికలకు, దిగు మోదాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 22 మంది బాలురకు పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక బోధన అందించారు. 50 మంది విద్యార్థినీ, విద్యార్థుల్లో 49 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఒక్కరు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. బాలికలలో కొంటా గంగా భవాని 600/577 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. దుంపా పావని 567, గబ్బాడ ఈశ్వరమ్మ 566, కిల్లో అరుణ 565, జనపరెడ్డి రేవతి 558 మార్కులను సాధించారు.బాలురు ఎస్. త్రినాధ్ 600/569 మార్కులు, జి.మణికంఠ 550, జి. చరణ్ 535 మార్కులను సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. ఎస్. కిరణ్ 529, కె. చందు 528, వి. మోహనరావు 525 మార్కులను సాధించారు.

**కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సుకు 34 మంది ఎంపిక**

సూపర్ 50 విద్యార్థుల్లో 34 మంది కాలేజ్ ఆఫ్ ఎక్సెన్సు ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 19 బాలికలు, 15 మంది బాలురు ఎంపికయ్యారు. బాలికలు మారికవలస, విసన్నపేట కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సు ప్రవేశానికి అర్హత సాధించారు. బాలురు జోగంపేట కాలేజ్ ఆఫ్ ఎక్సెన్సుకు అర్హత పొందారని ఐటిడి ఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

**విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు**

సూపర్ 50 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యార్థినీ, విద్యార్థులను మంచి శిక్షణ అందించి గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి బాటలు వేసిన ఉపాధ్యాయులకు పూర్వపు పి. ఓ అభినందనలు తెలియజేసారు. వి. అభిషేక్ సూపర్ 50 కోచింగ్పై ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారని పేర్కొన్నారు.

## ఉగ్రవాద దాడిలో మృతులకు కూటమి ఆధ్వర్యంలో సంతాపం




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):–** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన కూటమి నాయకులు మండల టిడిపి కేంద్రం వద్ద సంతాపం తెలియజేశారు. పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ఈ దుశ్చర్యను ఖండించి, ఇటువంటి పిరికిబంధ చర్యలు మానుకోవాలని హితవు పలికారు మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేశారు. ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దేవర సత్యనారాయణ,వెలగా శ్రీనివాసరావు,దార్ల కృష్ణ,నానేపల్లి రాఘవ,గోసల చిన్న తాతారావు, కొరిమి సూర్య గణేష్,పిక్కి గంగరాజు, తుమ్మల వెంకటరమణ,అడ్డూరి లావరాజు, కొప్పిశెట్టి వీరబాబు,ఈగల గూడుపు, చల్లపు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు,తదితరులు ఉన్నారు.

## విజయరామరాజుపేట జడ్పీ పాఠశాల విద్యార్థి మండల ఫస్ట్



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):** పది తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట జడ్పీ హైస్కూల్ కి చెందిన కాంద్రేగుల శంకర్ 581 మార్కులు సాధించి మండల ఫస్ట్ నిలిచాడని ఎంఈఓ బుద్ధ కాశి తెలిపారు. విద్యార్థి తండ్రి మహాలక్ష్మి నాయుడు ఆటో డ్రైవర్గా పని చేస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి శంకరును మాజీ సర్పంచ్ దొడ్డి కిషోర్, హెచ్ఎం ఉదయభాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ వేగి గోవిందరావు, గ్రామ పెద్దలు పలువురు అభినందించారు. ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సత్తా చాటారు. ప్రైవేటుకు దీటుగా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. వడ్డాది జడ్పీ హైస్కూల్లో 158 మంది పరీక్షలకు హాజరు కాగా126 మంది ఉత్తీర్ణ సాధించారని హెచ్ఎం పీవీ శేషుబాబు తెలిపారు. ఎస్.సాయి కుసుమకు 578, గేదెల మమతకు 566, ఎస్.నోము శ్రీసత్యకు 561 మార్కులు వచ్చాయి. వీరిని హెచ్ఎం శేషుబాబు, ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ అభినందించారు.

## ప్రతిభను కనబరిచిన జె.కె స్కూల్ విద్యార్థినులు




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):–** పదవ తరగతి -2025 పరీక్షా ఫలితాల్లో జె కె టాలెంట్ స్కూల్ , విద్యార్థినులు విశేష ప్రతిభ చూపారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయకుమార్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి డి. గీతిక 575 మార్కులతో పాఠశాల ప్రథమం గా నిలిచింది. ఎం . మార్టిన్ జోన్స్ 554, బి.రూప 551 లతో పాఠశాల ఉత్తమముగా నిలిచారు. పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిలను అభినందించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు.

ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

### తొలిసారిగా లక్షా 70వేల కోట్లు దాటిన గ్రామీణ పరిశ్రమల ఆదాయం

మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వం,దేశంలోని మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కోట్లాది మంది చేతివృత్తి కార్మికుల అలుపెరగని కృషి కారణమని తెలిపారు. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి రూ. 26109.07 కోట్లు కాగా, 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.116599.75 కోట్లకు చేరుకుందని తెలిపారు. అంటే ఇది దాదాపు నాలుగు రెట్లు పెరిగి 347 శాతం వృద్ధి నమోదు చేసింది. 2013–14లో అమ్మకాలు రూ.31154.19 కోట్లు కాగా.. 2024–25 లో రూ.170551.37 కోట్లకు చేరుకున్నాయి. అంటే 447 శాతం వృద్ధితో దాదాపు ఐదు రెట్ల పెరుగుదల నమోదైంది.ఇప్పటి వరకు నమోదైన వార్షిక అమ్మకాల్లో ఇదే అత్యధికం కావటం గమనార్హం.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 11 ఏళ్లలో ఖాదీ వస్త్రాల ఉత్పత్తిలో భారీ వృద్ధి నమోదైనట్లు తెలిపారు. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ వస్త్రాల ఉత్పత్తి రూ. 811.08 కోట్లు కాగా 2024–25లో రూ.3783.36 కోట్లకు చేరుకుంది. అంటే దాదాపు 366 శాతం వృద్ధితో నాలుగున్నర రెట్లు పెరిగింది.ఖాదీ దుస్తుల అమ్మకాలు కూడా విపరీతంగా పెరిగాయి. 2013–14 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.1081.04 కోట్లుగా ఉన్న ఈ అమ్మకాలు.. 2024–25లో రూ.7145.61 కోట్లకు చేరుకున్నాయి.అంటే 561 శాతం వృద్ధితో ఆరున్నర రెట్లు పెరిగాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పలు పెద్ద పెద్ద కార్యక్రమాల్లో ఖాదీని ప్రోత్సహించడం ఖాదీ దుస్తుల అమ్మకాలపై భారీ ప్రభావాన్ని చూపిందని ఆయన పునరుద్ఘాటించారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ లక్ష్యాల గురించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గరిష్ట ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమని తెలిపారు.ఉపాధికి సంబంధించి కూడా కేవీఐసీ గత 11 ఏళ్లలో రికార్డు సృష్టించింది. 2013–14లో మొత్తం ఉపాధి 1.30 కోట్లు కాగా 2024–25 నాటికి 49.23 శాతం పెరుగుదలతో 1.94 కోట్లకు చేరుకుంది. దిల్లీలోని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల భవన్ వ్యాపారం భారీగా పెరిగింది. 2013–14లో దీని వ్యాపారం రూ.51.02 కోట్లు కాగా.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.110.01 కోట్లకు చేరుకుంది.అంటే115 శాతం వృద్ధితో దాదాపు 2 రెట్లు పెరుగుదల నమోదైంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి మొత్తం 1018185 యూనిట్లు ఏర్పడ్డాయి. వీటికి సంబంధించిన రూ .73348.39 కోట్ల రుణానికి గాను రూ .27166.07 కోట్ల రాయితీని (మార్జిన్ మనీ సబ్సిడీ) కేంద్ర ప్రభుత్వం అందించింది. పీఎంఈజీపీ ద్వారా ఇప్పటివరకు 90,04,541 మందికి ఉపాధి లభించింది.గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2021–22లో రూ.25.65 కోట్లుగా ఉన్న కేవీఐసీ బడ్జెట్ను రూ.60 కోట్లకు పెంచారు.అంటే దాదుపు 134 శాతం పెరిగింది.ఇప్పటివరకు గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకం కింద 39244 ఎలక్ట్రిక్ కుండ చక్రాలు..227049 తేనెటీగ పెట్టెలు, తేనె కాలనీలు 2344 ఆటోమేటిక్, పెడల్ ఆపరేటెడ్ ధూపం తయారీ యంత్రాలు.. 7735 పాదరక్షల తయారీ, మరమ్మతు టూల్ కిట్లు 964 పేపర్ ప్లేట్, డోనా తయారీ యంత్రాలు 3494 ఏసీ, మొబైల్, కుట్టు, ఎలక్ట్రీషియన్, ప్లంబర్ టూల్ కిట్లు.. 4555 టర్న్ వుడ్, పనికిరాని చెక్కతో వివిధ వస్తువులు తయారు చేయటం, చెక్క బొమ్మల తయారీ యంత్రాలు 2367 తాటి బెల్లం, నూనె గని, చింతపండు ప్రాసెసింగ్ యంత్రాలను పంపిణీ చేశారు.గత మూడు ఆర్థిక సంవత్సరాల విషయానికొస్తే 2022–23లో మొత్తం 22284.. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 29854 అత్యధికంగా 2024–25లో 37218 యంత్రాలు, పరికరాలు పంపిణీ చేశారు. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద కేవీఐసీ ఇప్పటివరకు మొత్తం 287752 యంత్రాలు, టూల్కిట్లు, పరికరాలను పంపిణీ చేయడం ద్వారా స్వావలంబన కలిగిన భారత్ నిర్మాణానికి గణనీయమైన సహకారాన్ని అందించింది.

**మహిళా సాధికారత గురించి**

గత పదేళ్లలో కేవీఐసీకి చెందిన 18 డిపార్ట్మెంటల్, 17 నాన్ డిపార్ట్మెంటల్ నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా 7,43,904 మందికి శిక్షణ ఇచ్చామని.. వీరిలో 57.45 శాతం అంటే 4,27,394 మంది మహిళలే ఉన్నారని తెలిపారు. 5 లక్షల మంది ఖాదీ కళాకారుల్లో 80 శాతం మంది మహిళలే కావడం గమనార్హం. గత 11 ఏళ్లలో ఖాదీ కళాకారుల వేతనాలను 275 శాతం పెంచగా.. గత మూడేళ్లలో 100 శాతం పెంచారు.

### సైనిక దుస్తుల్లో ఉగ్రవాదులు

తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

**పహల్గాం ఉగ్రదాడి.. తీవ్రంగా కలచివేస్తోంది: పవన్ కల్యాణ్**

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడురోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు.

“పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం” అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

2nd pages.qxd 4/23/2025 8:52 PM Page 3



## రజక సంఘ సమావేశంలో పాల్గొన్న కూటమి నాయకులు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** చోడవరం లో రజక సంఘము సమావేశం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిధులుగా రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు. మల్లునాయుడు, ఎక్స్ ఎంపిపి పెదబాబు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ దేవర పల్లి వెంకట.అప్పారావు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామ అప్పారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గునూరు. మూలు నాయుడు, సిరపరపు. రమేష్



మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. WAT-TRS-OT-01-2025-26, తేదీ. 14.04.2025
పని పేరు: ఎలక్ట్రిక్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద WAP7/ WAG9 ఎలక్ట్రిక్ లోకో మోటివ్స్ యొక్క క్రూ ఫ్రెండ్లీ డ్రైవింగ్ క్యాబ్ నందు అసెంబ్లీ చేసిన డ్రైవరు సీటు యొక్క రిపేర్లు మరియు ఫిట్‌మెంట్ CLW/డ్రాయింగ్ నెం. 1209-08-131-010 ప్రకారం 3 సంవత్సరాల కాలం నిర్వర్తించుట.
టెండరు విలువ: ₹ 41,15,411/-.
బయానా: ₹ 82,300/-, పూర్తి చేయు కాలం: 3 (మూడు) సంవత్సరాలు.
టెండరు ముగింపు తేదీ & సమయం: 09.05.2025న 1500 గంటలకు.
టెండరు డాక్యుమెంట్లు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS), వాల్తేరు
PR-56/Q/25-26


## పదవ తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం



**తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):–** పదవ తరగతి ఫలితాలలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సత్తా చాటింది. ఈ సందర్భంగా యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. శిరిగినీడి సత్యదేవ్ 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని, చెరుకు సుమాంజలి 588 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానాన్ని, బందారు మేఘన (585), కూన రేణుక (585), మేకా లక్ష్మీ భవ్య (585) మండలంలో తృతీయ స్థానాన్ని సాధించారని కరస్పాండెంట్ వి. వి. అనీష్ తెలియ జేసారు. టి. తానియా (584), నాగుల్ల భవ్యశ్రీ (579), వేంపా కావ్యశ్రీ (577), నాయుడు అనిల్ కుమార్ (572) మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షలకు హాజరైన 51 మంది విద్యార్థులలో 16మంది విద్యార్థులకు 550 పైచిలుకు మార్కులు, 31మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. 47మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను, సత్కరించి అభినందించారు.

## పది ఫలితాలలో ప్రథమ స్థాయిలో గానుగుల ప్రశాంతి



**నాతవరం, (విశాఖ సమాచారమ్):–** పదవ తరగతి ఫలితాల్లో నాత వరం మండలానికి సంబంధించి పదవ తరగతి మండల ప్రథమ స్థానం గా గానుగుల ప్రశాంతి జడ్.పి.హెచ్.ఎస్ గునుపూడి 583 మార్కులు, తృతీయ స్థానంలో యాదగిరి ప్రేమ్ కుమార్ 580 మార్కులు జిల్లా పరిషత్ హై స్కూల్ నాతవరం, ద్వితీయ స్థానంలో ఎస్ వర్షిని 572 మార్కులు కేజీబీవీ నాతవరం సాధించారు వీరిని మండల విద్యాశాఖ అధికారి 2 వరహాలు బాబు అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు బిజెపి నాయకురాలు మజ్జిగ పంపిణీ



**నాతవరం, (విశాఖ సమాచారమ్):–** మండలంలో మాదనవరం గ్రామంలో బిజెపి మహిళ నాయకురాలు కునిశెట్టి భారతి ఆధ్వర్యంలో మజ్జిగ కూల్ డ్రింక్స్ ఉపాధి హామీ వేతనదారులకి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సీపట్నం బిజెపి అసెంబ్లీ సంయోజిక్ గవిరెడ్డి త్రినాథ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఉపాధి కూలీ వేతనం 114 రూపాయలు నుంచి దినసరి వేతనం 307 రూపాయలకు పెంచడం జరిగిందని, ఉపాధి హామీ పనిని అర్టికల్చర్, అగ్రికల్చర్ కి అనుసంధానం చేసి ఉద్యానవన పంటలకు ఇచ్చే రాయితీలను మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా రేపు మే 1 నుంచి రాష్ట్రంలో ఉన్న కోటి 20 లక్షల కార్డుదారులకు సంవత్సరానికి ?20 ప్రీమియం ద్వారా 18 నుంచి 70 సంవత్సరాలు వయసు వారికి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుంది మరియు ఫార్మా ఫౌంట నిర్మాణం రైతులు కొబ్బరి మామిడి జామ సపోటా కూరగాయల యొక్క పెంపకానికి ఉపాధి హామీ పని ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందని ఈ మోడీ గారి కల్పించిన కల్పించిన ఇతర సదుపాయాల కోసం వారందరికీ వివరించడం జరిగింది. మరియు గత నెల ఫిబ్రవరి నుంచి వేతన దారికి ఇవ్వవలసిన కూలీ డబ్బులు 961 కోట్లు మొన్న శనివారం సెంట్రల్ గవర్నమెంట్ రిలీజ్ చేయడం జరిగింది తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బొడ్డు వెంకట రజిని,దేవి,యువ నాయకులు కునిశెట్టి అనిల్, టీడీపి నాయకులు గోవింద్,శివలంక మనేష్, జనసేన నాయకులు శివాజీ, ఉపాధి హామీ మెటులు ,వీఆర్పీ ,కూటమి నాయకుల పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా ఉచిత వైద్య శిబిరం గోడపత్రికను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా శ్రీ దుర్గాంబ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, సబ్బవరం మరియు అనకాపల్లి జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో తేదీ 25-4-2025 శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు సబ్బవరంలో శ్రీ దుర్గాంబ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఏపి స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు శారదా నదిలో వ్యక్తి మృతి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** చోడవరం మండలం అంబేరుపురం గ్రామ కాలనీలో విసాదం చోటు చేసుకుంది ఎప్పటిలాగే పశువులు మేపటానికి వెళ్లిన వ్యక్తి ఇక తిరిగిరానీ లోకాని వెళ్లారని తెలిసి కుటుంబ సభ్యులు ప్రజలు కన్నీరు మున్నీరు గ విలపిస్తున్నారు ఈ గ్రామానికి చెందిన నందికోల. దేముడు( 63 )సంత్సరాలు వ్యక్తి పశువులు మెపటానికి ఎప్పటిలాగే శారద నది వైపు మెపటానికి తీసుకెల్లి అవి నది దాటుతున్న సమయం లో అతనుకూడా నదిలో దిగారు దురదృష్టవశాత్తు ఉబిలో దిగిపోయి ప్రాణాలు అర్పించారు ఆ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులు ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోయారని శోకసంద్రం లో మునిగిపోయారు.

## పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్టు జేపీ ఆఫ్ సోర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఇప్పుడు పని చేస్తున్న 12గంటల నుంచి 8 గంటల పని ఉండాలని పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది.

ఈ ధర్నాలో యూనియన్ అధ్యక్షులు బి జగన్ మాట్లాడుతూ గత 7 నెలల మెరైన్ డిపార్ట్మెంట్లో జేపీ ఆఫ్ సోర్స్( కాంట్రాక్టర్ వద్ద) కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలు జీవో ప్రకారం 23 వేల రూపాయలు ఇవ్వాలి, కానీ 13,695 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, మిగిలిన సుమారు పదివేల రూపాయలు అక్రమంగా కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, అలాగే 12 గంటలు పని చేపించుకోనే ఓటి కూడా ఇవ్వట్లేదు. వీక్లీ ఆఫ్,పండగ జాతియ సెలవులు ఇవ్వట్లేదు




ఈ రకంగా చట్టాల్ని అమలు చేయని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ సమస్యలపై ఇప్పటికే మార్చి నెలలో కాంట్రాక్టర్ ని కలవడం జరిగింది.అలాగే డి.సీ గారిని కలవడం జరిగింది, చైర్మన్ గారికి కూడా మెమోరండం ఇవ్వడం జరిగింది. అయినా పరిష్కారం చేయలేదు కాబట్టి ఈరోజు నీరసన తెలియజేశాం. 14 రోజుల్లోపు గాని సమస్య పరిష్కారం చేయకపోతే మే 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఈరోజు చైర్మన్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

ఈ నిరసనకు యునైటెడ్ పోర్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ పాల్గొని మద్దతుపై తెలిపారు ఈ కార్యక్రమంలో జెపి ఆఫర్స్ కార్మికులు శ్రీను, అప్పలరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కులు తక్కువ వచ్చాయని మనఃస్థాపంతో విద్యార్థి మృతి



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో మార్కులు తక్కువగా వచ్చిందని మనస్థాపానికి గురైన శ్రీకాకుళం విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శ్రీకాకుళం నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నగరంలోని బలగ ప్రాంతానికి చెందిన గురుగుబిల్లి వేణుగోపాలరావు బుధవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 393 మార్కులు వచ్చింది. మార్కులు తక్కువ వచ్చిందని తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో కలకలం చేరింది. వేణుగోపాలరావు శ్రీకాకుళం నగరంలోని వికాస్ టాలెంట్ స్కూల్‌లో పదోతరగతి చదువుతున్నాడు. విద్యార్థి తండ్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. తల్లి గృహిణి కాగా అక్క ఇంజినీరింగ్ చదువుతోంది. వేణుగోపాలరావు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు.

## మాడుగులలో ఉచిత మెగా దంత వైద్య శిబిరంకు విశేష స్పందన



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** మాడుగులలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా దంత వైద్య శిబిరం కు విశేష స్పందన లభించింది. బుధవారం మండల కేంద్రం స్థానిక వైభవ సీతారామాలయం వద్ద కేజే పురం గ్రామానికి చెందిన భానోదయా గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాపేటి రామ కొండారావు నేతృత్వంలో "అనిల్ నీరుకొండ (ఎన్ ఆర్ ఐ )ఆసుపత్రి" (సంగివలస )వారి సహకారం తో, మాడుగులగ్రామం,బొడ్డేడ గంగాధర్ (విశ్వహిందూ పరిషత్, మండలసేవాప్రముఖ్ ) ప్రోత్సాహం తో "ఉచిత మెగా దంత వైద్య శిబిరం" నిర్వహించారు. ఈ శిబిరం లో నిపుణులైన దంత వైద్యు లు చేత దంత పరీక్షలుజరిపి, వారియొక్క దంతసమస్యలను పరిష్కరించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ఎవరికైనా ట్రీట్మెంట్ లు అవసరమైన వారికి మరుసటిరోజు బస్ ఏర్పాటు చేసి వారిని హాస్పిటల్ కి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ నీరుకొండ వైద్య నిపుణులు డాక్టర్ సాయి ప్రహర్ష్, పి.ఆర్. వో.ఎన్. శ్రీనివాస్.హౌస్ సర్జన్స్ వరుణ్,భావన, పూర్ణిమ,గాయత్రి, సౌమ్య, శర్వాణి,పీజీ డాక్టర్లు అనూష, సుమజ,సిస్టర్ కమల పాల్గొని 86 మంది పేషంట్ హాజరు కాగా వారిని పరీక్షించి 60 మందిని ఆసుపత్రి కి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ , మాజీ సీడీసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు , చీడికాడ మండలం బీజేపీ నాయకులు శివాజీ రాజు, మాజీ ఎం. పి. టి. సి. అప్పాన భాస్కర్ రావు, మాడుగుల పంచాయతీ ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న 4వ జోన్ లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4 జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, కళ్యాణ మండపం, మార్కెట్లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్) గ్రౌండ్ ఫ్లోర్ నందు 8, 9,10,11, 12,13(జనరల్) & 15(ఎస్సీ) షాపు రూములు మరియు మొదటి అంతస్తు నందు 2(ఎస్సీ) & 3,4, 5,6,7,8, 9,10,11, 12,13,14,15(జనరల్) షాపు రూములు, జగదాంబ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31) 3,5,9, 10, 11, 12, 14 & 13(ఎస్టీ) షాపు రూములు, పాత బస్ స్టాండ్ ఫేస్-2(వార్డు నెం.35) 1,2,3,4, 5,6,8,10,11,13,14 & 7(ఎస్సీ), 9(ఎస్టీ), 12(ఎస్సీ) షాపు రూ ములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.39, లక్ష్మిటాకీస్ దగ్గర) 1,4,6,7,11, 12(జనరల్) & 8(ఎస్సీ), షాపు రూములు, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31, నియర్ జివిఎంసి, జోన్-4 ఆఫీసు) 9(ఫస్ట్ ఫ్లోర్) షాపు రూము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31) 39,47,51 షాపు రూములు, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము వెస్ట్ సైడ్ (గ్రౌండ్ ఫ్లోర్) (వార్డు నెం.31) 01 షాపు రూము, అంబేద్కర్ కళ్యాణ మండపం (వార్డు నెం.37), రెల్లివీధి రోడ్ సైడ్ షిప్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 30-04-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు.

సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో 4వ జోనల్ కార్యాలయం లోని పర్యవేక్షకును సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన ఉదయ్



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):–** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి తమ సత్తా చాటారు . మండలంలోని తిమిరాం గ్రామానికి చెందిన గుంపాన ఉదయ్ కుమార్ పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించాడు. 600 మార్కులకు 590 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడని వేచలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుపల్లి నరసింహమూర్తి తెలిపారు. విద్యార్థి తండ్రి సత్తిబాబు కళాసిగా పనిచేస్తుండగా తల్లి లక్ష్మి దినసరి కూలీగా పని చేస్తుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వలన ఈ మార్కులు సాధించానని ఉదయకుమార్ తెలిపాడు. అదేవిధంగా దేవరాపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్. చరణ్ 571 మార్కులు సాధించగా, కె వాసవి 567 మార్కులతో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరిని ఎంఈఓ 1 బి. పడాల్ దాసు, ఎంఈఓ 2 వి. ఉషారాణి పాఠశాల కమిటీ చైర్మన్ వారధి దేవుళ్ళు అభినందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 107 మంది 500 మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించారు. బేతపూడి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు 39 మంది పరీక్షలు రాయగా అందులో 33 మంది ఉత్తీర్ణలయ్యారు. ఈ ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ సిహెచ్ భువనమాధురి తెలిపారు. ఈ విద్యాలయంలో పెద్దాడ శ్రావణి 543 మార్కులు సాధించగా, కొయినాన త్రిపుర కళ్యాణి 541 మార్కులు సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం పట్ల మండల ప్రజలు వర్షం వ్యక్తం చేశారు.

## కింతాడ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):–** మండలంలో కింతాడ పంచాయతీ గ్రామాల్లో మహాత్మా గాంధీ ఎన్.అర్.ఇ.జి.ఎస్, సమగ్ర శిక్ష, మనబడి–మనభవిష్యత్ నిధులు కోటి 82లక్షల అంచనా వ్యయంతో కేజీబీవీ, ఎలిమెంటరీ స్కూల్స్ కు నిర్మించిన భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణాలను మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పుల వెలమ



కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ తో కలిసి ప్రారంభంచేశారు. బొట్టవానిపాలెంలో రూ.5.20లక్షలు అంచనా వ్యయం, మెరక రామచంద్రపురంలో రూ.17.40 లక్షలు,బత్తివానిపాలెంలో రూ. 8.70లక్షలు కింతాడలో రూ.18.27లక్షలు గొల్లలపాలెంలో రూ.13.92లక్షలు అంచనా వ్యయంతో ఎలిమెంటరీ స్కూళ్లకు నిర్మించిన కాంపౌండ్ వాల్స్ ను, అలాగే కేజీబీవీలో రూ.18లక్షల 50వేల అంచనా వ్యయంతో నిర్మించిన క్రాఫ్ట్ రూమ్ ను, అలాగే రూ.18లక్షల 50వేలతో అంచనా వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ రూమ్ ను, రూ. 48లక్షల అంచనా ఖర్చుతో నాలుగు తరగతులకు నిర్మించిన భవనాలను,అలాగే రూ. 47లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కాంపౌండ్ వాల్ ను ఎమ్మెల్యే బండారు ప్రారంభం చేశారు.క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో టీడీపీ సంస్థాగత ఎన్నికల మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాస్, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ రొంగలి మహేష్, జిల్లా విద్యా శాఖ అధికారి జి.అప్పారావునాయుడు, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింగరావు, ఎంపీడీఓ సాంబశివరావు, తహసీల్దార్ రమేష్ బాబు, ఉపసర్పంచ్ బండారు ముత్యాల నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు పల్ల కన్నమ్మ, ఎంఈఓలు సత్యనారాయణ, ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.చిన్నమ్మలు, స్కూల్ కమిటీ చైర్మన్ ఒమ్మి కృష్ణవేణి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు సురేంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**అనపర్తి, (విశాఖ సమాచారమ్):–** అనపర్తి మండలం రామవరం గ్రామంలో బిజెపి నాయకులు మల్లిడి సురేంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సురేంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ వితరణ చేశారు.అనపర్తి మండలం రామవరం గ్రామంలో బీజేపీ నాయకులు మల్లిడి సురేంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ శివా రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు.

కొండపల్లి సురేష్, మల్లిడి సురేంద్ర రెడ్డి మిత్ర బృందం సుమారు 20 మంది "డైరీ ఫ్రెండ్స్ సర్కిల్" పేరిట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా గత 10 రోజులుగా నిరంతరంగా మజ్జిగ వితరణ జరుగుతోంది. బుధవారం (పుట్టినరోజు సందర్భంగా) ప్రత్యేకంగా 200 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మిల్క్ డైరీ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లిడి సురేంద్ర రెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా గ్రామస్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

2nd pages.qxd 4/23/2025 8:53 PM Page 4



విశాఖ సమాచారమ్

గురువారం 24-4-2025

# విశాఖ మేయర్ పీఠం-ప్రలోభ రాజకీయాలు

కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను తమ వశం చేసుకోవటానికి తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించాయి. తొలుత మున్సిపల్ మేయర్, చైర్ పర్సన్‌లపై అవిశ్వాస తీర్మానంపై ఉన్న నాలుగేళ్ల కాలపరిమితి గడువును మూడేళ్లకు కుదించటానికి సవరణ తీసుకురావటానికి ప్రయత్నం చేశాయి. తీవ్ర విమర్శలు రావడంతో వెనక్కి తగ్గాయి. ఆ తరువాత వైసిపి అధీనంలో వున్న మహా విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) మేయర్ పీఠాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవటానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. కొంతమంది వైసిపి కార్పొరేటర్లును తమ పార్టీల్లో చేర్చుకొని గత మార్చి 22వ తేదీన 56 మంది సభ్యుల సంతకాలతో అవిశ్వాస తీర్మానం ఇచ్చాయి. ఫలితంగా అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని ఇంచార్జి కమిషనర్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 19న ఏర్పాటు చేశారు.

ఎ.పి మున్సిపల్ కార్పొరేషన్-1955 నిబంధనల ప్రకారం అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే కౌన్సిల్‌లో ఓటింగ్ హక్కు కలిగిన సభ్యుల్లో 2/3 వంతు సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం జివిఎంసి లో 97 మంది కార్పొరేటర్లతో పాటు మరో 14 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం 111 మంది సభ్యులుగా ఉన్నారు. కూటమి ప్రతిపాదించిన తీర్మానం నెగ్గాలంటే 2/3 అంటే 74 మంది సభ్యులు అవసరం. అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇచ్చేనాటికి ఇంతమంది సభ్యులు కూటమికి లేరు. ఈ నేపథ్యంలో వైసిపి కార్పొరేటర్లపై ఆపరేషన్ ఆకర్ష్‌కు పాల్పడింది. అలాగే కూటమిలో ఉన్న వారిని కాపాడుకోవటానికి మలేషియా విహార యాత్రకి కుటుంబ ప్యాకేజీగా తీసుకెళ్ళి విదేశాల్లో క్యాంప్ రాజకీయాలకు తెరలేపింది. మొత్తం 27 మంది వైసిపి కార్పొరేటర్లను తన వైపుకు చేర్చుకుంది. అయినా అవిశ్వాసంలో నెగ్గలేమనే భయంతో కేరళలోని వైసిపి క్యాంప్ నుండి మరికొందరు వైసిపి కార్పొరేటర్లను రాబట్టడానికి పోలీసు అస్త్రాన్నీ వాడారు. దీనికి ప్రతిగా వైసిపి కూడా తమ కార్పొరేటర్లు కూటమి పార్టీల్లోకి వెళ్లకుండా నిరోధించేందుకు కుటుంబ ప్యాకేజీగా శ్రీలంక విహార యాత్రకు తీసుకెళ్ళి క్యాంప్ శిబిరాన్ని నడిపింది. తాయిలాలను ఎరేసింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నుండి మంత్రి లోకేష్ తోపాటు అనేకమంది స్వయంగా రంగంలోకి దిగారు. కొంతమంది మంత్రులను విశాఖలో మకాం పెట్టించారు. అయినా కేవలం 74 మంది మద్దతుతో అతి కష్టం మీద బయటపడింది.

**మేయర్ మారితే పార్టీల విధానాలు మారతాయా?**

ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి జగన్మోహన్ రెడ్డి వరకు రాజకీయ విలువలు, నీతి, నిజాయితీ ప్రజాస్వామ్యం గురించి తెగ వల్లె వేస్తున్నారు. తామే పవిత్రులమన్నట్లు ఎవరికి వారు సర్టిఫికెట్లు ఇచ్చుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. వైసిపి నాలుగేళ్ల కాలంలో విశాఖను అవినీతి ఊబిలో ముంచిందని, అందిన కాడికి అందినట్లు దోచుకున్నారని, ఇపుడు అవిశ్వాస తీర్మానంతో వైసిపి అరాచక పాలన నుండి విశాఖను విముక్తి చేశామని టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వం పగల్బాలు పలుకుతున్నారు. ఇకనుండి ప్రజారంజకంగా విశాఖను అభివృద్ధి పథాన నడిపిస్తామని ప్రకటనలు చేస్తున్నారు.

వాస్తవంగా వైసిపి నాలుగేళ్ల కాలంలో విశాఖ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది. కేంద్ర బిజెపి ఆదేశిత హానికర పట్టణ సంస్కరణలను విశాఖలో అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను విధానాన్ని తీసు కొచ్చింది. చెత్తపై యూజర్ చార్జీలు విధించింది. స్మార్ట్ సిటీ ప్రాజక్టులు, క్రీడా మైదానాలు, పార్కులు, స్టేడియంలు వంటి ప్రజల ఉమ్మడి ప్రయోజనాల ఆస్తులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) పేర ప్రైవేట్ శక్తులకు ధారాదత్తం చేసింది. ఇప్పుడు టిడిపి, జనసేన కూటమి వైసిపి అమలు చేసిన విధానాలను రద్దు చేస్తామని చెప్పటం లేదు. ఆస్తి విలువ ఆధార ఆస్తి పన్నును సమీక్షించి రద్దు చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏడాది దాటుతున్నా నోరు మెదపటం లేదు. కనీసం ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంచుతున్న విధానాన్ని కూడా రద్దు చేయకుండా అమలు చేస్తున్నది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆస్తి పన్ను తగ్గింపుపై ఇటీవల జరిగిన జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో సిపిఐ(ఎం) కార్పొరేటర్ ప్రతిపాదించిన ఎజెండాకు కూడా టిడిపి, జనసేన, బిజెపి కూటమి కార్పొరేటర్లు మద్దతు ఇవ్వకుండా వ్యతిరేకించారు. ఇపుడు నీటి చార్జీలు, మురుగు నీటి చార్జీలు పెంచటానికి ప్రయత్నంచడమే కాకుండా మొత్తం మంచి నీటి వ్యవస్థను ప్రైవేటీకరించబోతున్నారు.

మోడీ ప్రభుత్వ పట్టణ సంస్కరణలను వైసిపి కన్నా కూటమి వేగంగా అమలు చేస్తున్నది. జివిఎంసి ఆస్తులను పిపిపి పేర బడా సంస్థలకు ధారాదత్తం చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రతి పౌర సేవలకు యూజర్ చార్జీలను ప్రజల నుండి వసూలు చేయనున్నారు.

టిడిపి కూటమి కూడా అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి వలె రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని కాగితాలకే పరిమితం చేసింది. ఈ ప్రభుత్వం కూడా జివిఎంసి నిధులను సుమారు రూ.370 కోట్లు ఇవ్వకుండా వాడుకుంటూ వేధిస్తున్నది. అంతేగాక విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లు సొంతగా వసూలు చేసుకొని వినియోగించుకునే వృత్తి పన్నును ఏకపక్షంగా చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌కి తరలించుకుపోయింది. దీనివల్ల జివిఎంసి ఏడాదికి సుమారు రూ.65 కోట్లు ఆదాయం నష్టపోయింది. ఇపుడు జివిఎంసి ని అభివృద్ధి పేర అప్పుల ఊబిలోకి దించబోతున్నారు. అందువల్ల విశాఖ మేయర్ వైసిపి నుండి టిడిపి కూటమికి బదిలీ అయినా విశాఖ ప్రజలకు వొరిగేదేమీ లేదు. పైగా గతంకన్నా వేగంగా కేంద్ర బిజెపి పట్టణ సంస్కరణల అమలు, ప్రజలపై రకరకాల పన్నుల వడ్డింపుతో పాటు మున్సిపల్ మౌలిక సదుపాయాలు, ప్రజల ఉమ్మడి ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతోంది.

పంచాంగం

బుధవారం 23-4-2025

శ్రీ విశ్వావసు నామ సంవత్సరము

ఉత్తరాణాయణం, వసంత రుతువు

చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. ఏకాదశి ప. 02.28 |
| నక్షత్రం | : శతభిషం ప. 10.49 |
| వర్జ్యం | : సా. 4.43 ల 6.11 |

# భారతీయ తొలి మహిళా డాక్టరేట్





తొమ్మిది దశాబ్దాల క్రితం ఓ యువతి విజ్ఞాన శాస్త్రంలో ఎంఎస్సీ చేయడం కోసం ఒక పోరాటమే చేయాల్సివచ్చింది. ఆవిడ పోరాడింది చిన్న వ్యక్తితో కాదు. నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్‌తో! ఆ యువతి కమలా సోహానీ ఈవిడే సైన్సు విభాగంలో పీహెచ్‌డీ పొందిన తొలి భారతీయ మహిళ!

బొంబాయిలో 1911 జూన్ 18న జన్మించారు కమలా భాగ వత్. బొంబాయి ప్రెసిడెన్సీ కళాశాల నుంచి రసా యన శాస్త్రంలో బీఎస్సీ పట్టా పొందారు. తర్వాత సీవీ రామన్ డైరెక్టర్‌గా ఉన్న టాటా సైన్స్ ఇన్‌స్టిట్యూట్ (నేడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, బెంగ ళూరు)లో ఎమ్మెస్సీ చదవాలని ప్రయ త్నించారు. ఆ రోజుల్లో ఉన్నత చదు వుకు మహిళలు అర్హులు కాదని భారతీయ సమాజం భావించేది. సీవీ రామన్ కూడా దాన్నే నమ్మి ఆమెకు ప్రవేశాన్ని నిరాకరించారు. అయితే ఆ నిర్ణయాన్ని స్వీకరించక, గాంధీజీ ఆదర్శాలను బలంగా నమ్మిన కమలా భాగవత్ సత్యాగ్రహం చేయాలని నిర్ణయించుకున్నారు. తొలుత రామన్ మహాశ యుడు కమల పట్టుదలను గమనించ లేకపోయారు. ఆమె మౌనంగా రోజుల తరబడి నిరసన తెలపడంతో రామన్ దిగిరాక తప్పలేదు. చివరకు ప్రవేశ మిచ్చారు. అయితే కొన్ని నిబంధనలతో! అది కూడా రెగ్యులర్ విద్యార్థిగా తీసుకోలేదు. ఒక సంవత్సరం పాటు ప్రొబేషనరీగా చేరవలసి వచ్చింది. 'అవసరమైతేనే రాత్రింబవళ్ళు కష్టపడాలి. ప్రయోగశాల వాతావరణాన్ని పాడు చేయకూడదు'%-% ఇలాంటివి ఆ అధ్వాన్నపు నిబంధనలు!

అయితే లక్ష్యసాధన కోసం ఓర్చుకుని కష్టపడి 1936లో ఎమ్మెస్సీ డిగ్రీ పొందారు. పాలు, పప్పు, చిక్కుళ్ళలో ప్రొటీన్ల గురించి కమల శోధించి ఎమ్మెస్సీ పట్టా కోసం సిద్ధాంత గ్రంథం రాశారు.దీంతో రామన్ మహిళాశక్తిని గుర్తించి ఆ సంవత్సరం నుంచే విద్యార్థినులకు అవకాశం కల్పించడంప్రారంభించారు. అలా కమల విజ్ఞాన శాస్త్రాల అధ్య యనానికి సంబంధించి మహిళలకు తొలి దారి దీపమయ్యారు. పీహెచ్‌డీ కోసం కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో చేరారు. తన 16 నెలల పరిశోధనలో 'సైటోక్రోమ్ సి' అనే ఎంజైమ్ ఉందనీ, అన్ని మొక్కల కణాలలో జరిగే ఆక్సీకరణలో దీని పాత్ర ఉంటు న్నదనీ కనుగొన్నారు. తన పరిశోధనా ఫలితాలను కేవలం 40 పుటలు ఉన్న సిద్ధాంత గ్రంథంగా కేంబ్రిడ్జి యూని వర్సిటీకి సమర్పించి పీహెచ్‌డీ పట్టా పొందారు. విజ్ఞాన

శాస్త్ర రంగంలో పీహెచ్‌డీ పొందిన తొలి భారతీయ మహిళగా కమల అవతరించారు.ఇండియా వచ్చి వివిధ ఉద్యోగాలు చేస్తున్న సమయంలో ఎం.వి. సోహా నీతో 1947లో వివాహం జరిగింది. అప్పటి నుంచి కమలా భాగవత్‌పేరు కమలా సోహానీగా మారింది. ఆమె చేసిన పరిశోధనలు భారతీయ సమాజానికి చాలా విలువైనవి. పప్పు ధాన్యాలు, చిక్కుళ్ళు, తాటి బెల్లం, నీరా లేదా ఈత కల్లు, తాటి మొలాసిస్, బియ్యప్పిండి మొదలైన వాటి పోషక విలువలకు సంబంధించి ఆమె చేసిన పరిశోధనలు తిరుగు లేనివి.

ఎనభయ్యారేళ్ళ వయసులో న్యూఢిల్లీలో తనను గౌరవించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో 1998 జూన్ 28న ఆమె హఠాత్తుగా మరణించడం ఆమె జీవన యాత్రకు ఆశ్చర్యకరమైన ముగింపు!

# దొంగ నోటు - సంతకం






ఓ పెట్రోల్ బంక్ కి ఆ పెద్దాయన వెళ్ళారు. కారుకి పెట్రోల్ పోయమన్నారు. పెట్రోల్ పోసిన కుర్రాడికి ఓ వంద నోటు ఇచ్చారు. అయితే ఆ వ్యక్తి ఆ నోటుని తిరిగి పెద్దాయనకు ఇస్తూ సార్ దొంగ నోట్ల చెలామణి ఎక్కువగా ఉండడం వల్ల మీరీ నోటుపైన మీ సంతకం చేయించుకుంటున్నాం సార్. కనుక దయ చేసి మీ సంతకం చేసివ్వండి సార్ అన్నాడు.

ఆ పెద్దాయన సరేనని ఆ నోటుపై సంతకం చేసిచ్చాడు.

పెట్రోల్ బంక్ మనిషి ఆ నోటుని అటూ ఇటూ పరిశీలించి సార్, నేను మిమ్మల్ని మీ సంతకం చేయమని అడిగానండి....అంతేతప్ప నోటుమీద ఉన్న ముద్రిత సంతకాన్ని కాదండి అని అన్నాడు.

అయితే ఆ పెద్దాయన నవ్వుతూ ఆ నోటు మీదున్న సంతకం నాదేనయ్యా...నేను ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా ఉండడం వల్ల నా సంతకం రూపాయి నోట్లపై చోటు చేసుకుంది అన్నారు.

ఈ అనుభవానికి సొంతదారు మరెవరో కాదు, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ పద్మవిభూషణ్ హెచ్. వి. ఆర్. అయ్యంగార్. ఆయన పూర్తి పేరు హరవు వెంకట నరసింహ వరదరాజ అయ్యంగార్. ఆయన 1902 ఆగస్టు 23వ తేదీన జన్మించారు. 1978 ఫిబ్రవరి 22వ తేదీన మరణించారు. ఆయన 1957 మార్చి ఒకటో తేదీ నుంచి 1962 ఫిబ్రవరి 28వ తేదీ వరకు రిజర్వ్ బ్యాంకుకు ఆరవ గవర్నరుగా వ్యవహరించారు. 1962వో పదవీ విరమణ చేసిన తర్వాత ఆయన రాసిన వ్యాసాల సంకలనం ఆయన శతజయంతి సందర్భంలో అనగా 2002లో థ్రూ ది రైటింగ్స్ ఆఫ్ హెచ్ వీ ఆర్ అయ్యంగార్ అనే శీర్షికతో ఓ పుస్తకం ఆవిష్కృతమైంది. ఆయన కుమార్తె ఇందిర, అల్లుడు బిపిన్ పటేల్ కలిసి ఈ పుస్తకాన్ని రూపొందించారు.

**- యామిజాల జగదీశ్**

# వావ్.. ఐదేళ్లకే పుస్తకం రాసేసింది!




ఐదేళ్ల వయసుండే పిల్లలు ఆటపాటల్లో గడుపుతారు. స్కూల్‌కి వెళ్లనని మారాం చేస్తారు. కానీ బెల్లా మాత్రం అవేవీ చేయలేదు. పుస్తకం రాసి ప్రచురించింది. ఇప్పుడు దానికి కొనసాగింపు గా మరో పుస్తకం రాయబోతోంది. అందరూ తన ప్రతిభను చూసి ఆశ్చర్యపోతున్నారు.

బెల్లా.జె.డార్క్ అనే పాప యూకేలోని వేమౌత్ ప్రాంతంలో పుట్టింది. చిన్ననాటి నుంచే అమ్మ చెప్పే కథలు వింటూ పెరిగింది. చిన్నారుల కోసం ప్రచురించే పుస్తకాలు చదివి, వాటి మీద ఆసక్తి పెంచుకున్న తను సొంతంగా కథలు రాయాలని ఐదేళ్ల వయసులో నిశ్చయించుకుంది. కానీ ఏ అంశం మీద రాయాలా అని ఆలోచిస్తూ ఉంది. ఆ సమయం లో తను గీసిన ఓ పిల్లి బొమ్మను చూసి ఓ ఆలోచన వచ్చింది. వెంటనే దాన్ని అక్షరరూపంలో పెట్టేసింది. ఆ కథే (ది లాస్ట్ క్యాట్).

ఐదు రోజులపాటు ఆ కథ రాసిన బెల్లా దానికి తనే సొంతంగా బొమ్మలు కూడా వేసింది. అర్ధరాత్రి పూట ఇంటి నుంచి బయటకు వెళ్లిన పిల్లి ఎలాంటి ఇబ్బందులు పడింది, తిరిగి ఎలా తన ఇంటికి చేరిందనేది ఇందులోని కథ. ఈ కథే ఎందుకు రాశావని బెల్లాని అడిగితే, 'పిల్లలు అలా ఎవరికీ చెప్పకుండా ఎక్కడికీ వెళ్లకూడదు. ముఖ్యంగా రాత్రిపూట అస్సలే వెళ్లకూడదు. ఆ విషయం అందరికీ చెప్పాలనే ఈ కథ రాశాను' అంటోంది. 2022 జనవరి 31న ఈ కథ పుస్తకంగా ప్రచురితమయ్యేనాటికి బెల్లాకు ఐదేళ్ల 211 రోజులు. ఈ విషయాన్ని గుర్తించిన గిన్నిస్ ప్రతినిధులు 'అతి చిన్న వయసు రచయిత్రి' అంటూ రికార్డు అందజేశారు.

'ది లాస్ట్ క్యాట్' పుస్తకం ఇప్పటికి వేల కాపీలు అమ్ముడు?యింది. ఈ పుస్తకం చదివి అనేకమంది బెల్లాకు మెయిల్స్ చేస్తున్నారు. తను రాసిన కథను మెచ్చుకుంటున్నారు. ఆ సంతోషంతో ఆ కథకు కొనసాగింపుగా మరో కథ రాసేందుకు సిద్ధమవుతోంది. ఖాళీ సమయాల్లో ఈత కొట్టడం, ఆడుకోవడం తనకు ఇష్టమని అంటోంది బెల్లా.

# ఆ రాజు తీరు ఇందుకేసుమీ!

హాతిమ్ థాయ్ సుప్రసిద్ధ దాత. అరబ్ దేశంలో ఉండేవారు. ఆయన రాజు. ఆయన వద్దకు ఎవరొచ్చి ఏది అడిగినా లేదు అనకుండా ఇచ్చేవారు. ఇవ్వడం అనేది ఆయన ఆశయాలలో ఒకటి. అందుకే ఆ రాజు కాస్తా కొన్నేళ్ళ తర్వాత ఏమీ లేనివాడయ్యాడు.

ఓరోజు కొందరు ఆయనను చూడ్డానికి వచ్చారు.

అరబ్ దేశస్తులు అతిథులకు సపర్యలు చేయడంలో ముందుంటారు. అందుకోసం దేన్నయినా త్యాగం చేయడానికి ఆలోచించరు.

అతిథులకు సేవలు చేయడం అనేది నారికెంతో ఆనందం. అందులో ఉన్న తృప్తి తనివితీరదంటారు.

బాతిమ్ థాయ్ తనను వెత్తుకుంటూ వచ్చిన అతిథులకు అరబం సంస్కృతి సంప్రదాయాలను బట్టి సపర్యలు చేశారు.

మధురమైన పదార్థాలతో విందు ఇచ్చారు.

అతిథులు తినడం అంతా అయిపోయిన తర్వాత మీరు ఏ విషయమై వచ్చారు అని అడిగారు హతీమ్ థాయ్.

వారు, మీ దగ్గరకు ఎవరొచ్చి ఏదడిగితే అది ఇస్తారని విన్నాం. అస్సలు లేదనకుండా పంపిస్తారట. మీరు మహాదాత అని ఆనోటా ఈనోటా విన్నాం. అందుకే మీ దగ్గరకు ఒకటి అడిగి పొందుదామనే వచ్చాం అన్నారు.

హాతిమ్ థాయ్ ఇప్పటివరకూ నన్ను ఫలానాది కావాలి అని అడిగిన వారికి లేదనకుండా ఇచ్చిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడు నేనున్న పరిస్థితి మీకు తెలుసు. కనుక దయ చే, నా దగ్గర ఉన్నదే అడగండి. నా దగ్గర లేనిది అడిగి నన్ను నిరాశపరచకండి అన్నాడు.

అతిథులు ఆయన చెప్పిన మాటలన్న విన్న తర్వాత మీ దగ్గర లేనిది అడగడానికి రాలేదు. మీ దగ్గర ఉన్నదే అడగడానికి వచ్చాం అన్నారు.

హాతిమ్ థాయ్ అలాగైతే చాలా సంతోషం. మీకేం కావాలో చెప్పండి. అది నా దగ్గర ఉంటే తప్పక ఇస్తాను అన్నాడు.

అతిథులు మీ గుర్రాన్ని మాకు ఇవ్వండి అన్నారు.

ఆ మాట వినడంతోనే హాతిమ్ థాయ్ విస్తుపోయాడు. కళ్ళు చెమ్మగిల్లి తల దించుకున్నాడు.

అతిథులు మీ దగ్గరున్న గుర్రం ఉన్నతి శ్రేణికి చెందినదని తెలిసింది. అరబ్ దేశంలోనే అతి వేగంగా పరుగిడుతుందని తెలిసింది. మీకదంటే ప్రాణానికి ప్రాణమని తెలుసు., అది ఇవ్వవలసి వస్తున్నందుకు బాధ పడకండి అన్నారు.

హాతిమ్ థాయ్ అందుకోసం నేను బాధ పడటం లేదు. దాన్ని మీకు ఇవ్వలేకపోయినందుకు బాధ పడుతున్నాను. నా జీవితంలో ఇప్పటి వరకు ఉపయోగించని మాటను ఇప్పుడు మీకు చెప్పవలసి వస్తున్నందుకు బాధ పడుతున్నాను అన్నాడు.

అతిథులు మీరెందుకు ఆ గుర్రాన్ని ఇవ్వలేకపోతున్నారు అని ప్రశ్నించారు.

హాతిమ్ థాయ్ ఇప్పుడా గుర్రం తన దగ్గర లేదన్నాడు.

అతిథులు మీరు అబద్ధాలాడుతున్నారు. మీ దగ్గరకొచ్చే ముందు కూడా దాన్ని కోటలో చూశాం. ఇంతలో అది ఎలా మాయమవుతుంది అని అయోమయంగా చూసారు.

హాతిమ్ థాయ్ మీరు అతిథులుగా వచ్చారు. మీకు విందివ్వడం నా బాధ్యత. కానీ మీకు వంట వడ్డించి ఇవ్వడానికి నా దగ్గర ఏమీ లేదు. దాంతో ఆ గుర్రాన్ని కోసి మీకు వంట చేసి పెట్టాను అన్నాడు.

ఆ మాటకు అతిథులు నిశ్చేష్టులయ్యారు.

హాతిమ్ థాయ్ రాజైనప్పుడు నిచిత్రంగా ప్రవర్తించాడు.

ఆయన రాజు అని పట్టాభిషేకం చేసినప్పుడు తనకు చెవులు వినిపించడం లేదన్నాడు.

అందరూ విస్తుపోయారు.

ఆరు నెలల తర్వాత ఓరోజు హాతిమ్ థాయ్ ఇప్పుడు నాకు బాగానే వినిపిస్తోంది అన్నాడు.

ఆ మాట విన్నవారందరికీ ఏమీ అర్థం కాలేదు.

ప్రధాన మంత్రి హాతిమ్ థాయ్ ని విడిగా కలిసారు. రాజా, పట్టాభిషేకం సంద్రభంలో చెవులు వినిపించడం లేదన్నారు. కానీ ఇప్పుడు చెవులు పని చేస్తున్నాయని చెప్పారు. ఇలా చెప్పడంలో ఏదో విషయం దాగి ఉన్నట్టు అనిపిస్తోంది అన్నాడు. అదేంటో తెలీడం లేదన్నాడు.

హాతిమ్ థాయ్ ఓ నవ్వు నవ్వాడు. తన చెవులు బాగానే ఉన్నాయని, నేను పట్టాభిషేకం రోజున కావాలనే అబద్ధం చెప్పానని అన్నాడు.

ప్రధానమంత్రి ఎందుకలా అబద్ధం చెప్పారని అడిగాడు.

అప్పుడు హాతిమ్ థాయ్ పదవిలో ఉన్నాననగానే ముఖస్తుతి కోసం నాలుగు మాటలు చెప్పి నన్ను పొగిడి తమకు కావలసిన పనులు చేయించుకునే స్వార్థపరులు వారు. నాకీ విషయం బాగా తెలుసు. ఇందుకే నాకు చెవులు పని చేయడం లేదని కావాలనే చెప్పాను. అలా చెప్పుకోవడంతో స్వార్థపరుల నుంచి భజన పరులనుంచి తప్పించుకున్నాను. నేనలా చెప్పడానికి మరొక కారణం ఉంది అన్నాడు.

ప్రధానమంత్రి ఏమిటది అని అడిగాడు.

హాతిమ్ థాయ్ నాకు చెవులు వినిపించవనుకుని నా లోటుపాట్ల గురించి నా ముందే నిర్భయంగా చెప్పుకుంటారని మనసులో అనుకున్నాను. అప్పుడు ఎవరు స్వార్థపరులో కారో తెలుసుకోవాలన్నదే నా ఆలోచన. ఇలాగే తాను నా గురించి ఏమనుకుంటారో తెలుసుకున్నాను. ఎవరు సరైన వారో ఎవరు కాదో తెలుసుకున్నానన్నాడు. నిజంగానే నేను చెవిడివాడినని నా గురించి ఎవరెవరు ఏం మాట్లాడుకున్నారో తెలుసుకోగలిగాను. తప్పటడుగువు వేసిన వారిని కనుక్కోగలిగానన్నాడు. నేను చెవిడివాడిననుకుని చిత్తమొచ్చినట్టు వ్యవహరించినా చివరకు నష్టపోయారు. నా పేరుని ఎవరెలా ఉపయోగించుకున్నారో తెలిసిందన్నాడు. ఆరు నెలల్లో ఎవరేంటో తెలిసింది వారితో భవిష్యత్తులో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలిసిందన్నాడు. నన్నెవరూ మోసగించలేరని చెప్పాడు. ఎవరెలా నాశనమయ్యారో చూశానన్నాడు. అధికారులలో కొందరు మూర్ఖులు ఉన్నారు. వారిని గుర్తించగలిగానన్నాడు. వాళ్ళు ఎంత మంది నిజాయితీపరుల్ని ఎలా దగా చేశారో తెలుసుకున్నాను. ఎవరితో ఎలా ఉండాలో జాగర్తపడ్డాను. అబద్ధాలతో అట్టడుగులోకి పోయినవారున్నారు. ఎవరితో ఎంత జాగర్తగా ఉండాలో అర్థమైందన్నాడు. నిజానికి ఇటువంటి వారే శత్రువులకన్నా ప్రమాదకైన నారు. ఇది ఈ రాజు విషయంలోనే కాదు, మన జీవితంలోనూ జాగర్త పడటానికి కొన్నిసార్లు నటించడం అన్నది తప్పదు. అప్పుడే మనం ఎలాంటి అవాంతరాలనైనా అధిగమించొచ్చు.

**- యామిజాల**

# చరిత్రలో ఈ రోజు (ఏప్రిల్ 24)

**సంఘటనలు**

1704 : మొదటి వార్తాపత్రిక అమెరికా లోని బోస్టన్ నగరం నుండి ప్రారంభించబడింది.

1993: 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ వ్యవస్థ అమలులోకి వచ్చింది. 110 సంవత్సరాల క్రితం 1882 లో రిపన్ ప్రవేశపెట్టిన "స్థానిక ప్రభుత్వము" అనే ఆలోచన, 84 సంవత్సరాల తరువాత మహాత్మా గాంధీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యము' వాస్తవంగా అమలు లోకి వచ్చిన రోజు.

1967 : వ్లాదిమిర్ కొమరోవ్ అనే అంతరిక్ష శాస్త్రవేత్త పారాచూట్ తెరుచుకోకపోవటం వల్ల సూయజ్-1 లో మరణించాడు. ఇతడు అంతరిక్ష నౌకలో మరణించిన మొదటి వ్యక్తిగా నిలిచాడు.

1970 : చైనా పంపిన మొదటి ఉపగ్రహం, డాంగ్ ఫాంగ్ హాంగ్ 1

2005 : దక్షిణ కొరియాలో క్లోనింగ్ ప్రక్రియ ద్వారా జన్మించిన కుక్క, స్నప్పీ.

**జననాలు**

1884: విస్సా అప్పారావు, మద్రాసు సంగీత అకాడమి మూలస్తంభాలలో ఒకరు.

1927: నండూరి రామమోహనరావు, తెలుగు పాత్రికేయుడు, అభ్యుదయవాది, 'ఆంధ్రజ్యోతి' పూర్వ సంపాదకుడు. (మ.2011)

1929: రాజ్‌కుమార్, భారత చలనచిత్ర నటుడు, గాయకుడు. (మ.2006)

1934: ఏడిద నాగేశ్వరరావు, తెలుగు సినిమా నిర్మాత. (మ.2015)

1938: కోవెలమూడి బాపయ్య , తెలుగు, హిందీ, చిత్ర దర్శకుడు

1941: షరాఫ్ తులసీ రామాచారి , పేరెన్నికగని, వేల కార్టూన్లను పత్రికలలోనూ ప్రచురించాడు.

1945: లారీ టెస్లర్, న్యూయార్క్ కు చెందిన కంప్యూటర్ శాస్త్రవేత్త. (మ.2020)

1952: చిలుకూరి దేవపుత్ర, ఏకాకి నౌక చప్పుడు, వంకరటింకర ఓ, ఆరుగ్లాసులు ఇత్యాది రచనల రచయిత. (మ.2016) )

1956: తీజన్ బాయి, ఫోక్ సింగర్

1969: శంకరమంచి రామకృష్ణ శాస్త్రి, సుప్రసిద్ధ ఖగోళ, జ్యోతిష శాస్త్ర పండితుడు, జ్యోతిష శాస్త్రవేత్తగా, పండితునిగా, పురోహితునిగా ప్రసిద్ధుడు.

1973: సచిన్ టెండుల్కర్, భారత క్రికెట్ ఆటగాడు.

1985: గజాల , తెలుగు, తమిళ , మళయాళ సినీనటి.

**మరణాలు**

1999: ఎమ్.వి.రాజమ్మ, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలసినిమా నటి, నిర్మాత (జ.1923)

2000: రామినేని అయ్యన్న చౌదరి, సంఘసేవకుడు, దాత, కళాపోషకుడు, విద్యావేత్త.

2004: జె.వి.సోమయాజులు , సినిమా నటుడు, రంగస్థల నటుడు (జ.1928)

2011: సత్య సాయి బాబా, భారతీయ ఆధ్యాత్మిక గురువు. (జ.1926)

# యుఎల్సి భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోండి : అర్బన్ తహసీల్దార్ రమేష్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నగరంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వ నిభంధనల ప్రకారం క్రమభద్ధీకరణ చేయడం కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో పలు ప్రాంతాల్లో భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్నాయని, వాటిని ఆయా లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 22వ తేదీన 27వ నంబర్ జిఒ ను విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో 150 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న



భూములను ఆయా లబ్ధి దారులకు ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తా మన్నారు. 150 చదరపు గజాల కంటే ఎక్కువ ఉంటే దానికి ప్రభుత్వ ధరను వసూలు చేస్తా మన్నారు. అలానే జిఒ నెంబర్ 30 ప్రకారం ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న లబ్దిదారులకు కూడా 150 చదరపు గజాల స్థలం వరకు ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. అయితే వీటి కోసం ఆయా లబ్దిదారులు తమ రిజిస్టర్డ్ డాక్యుమెంట్, దాని లింక్ డాక్యుమెంట్, మున్సిపల్ పన్ను రశీదు, అధార్ కార్డు, లేటెస్ట్ ఈసి, గూగుల్ సర్వే రిపోర్టు, మరియు దీనికి సంబంధిచిన మూడు దరఖాస్తులు తమ ప్రాంత విఅర్ఓ లకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ లోపున అందచేయాలన్నారు. అలానే 296 జిఒ ప్రకారం 2015-16 సంవత్సరంలో నగర పరిధిలో సుమారు 3500 మంది లబ్దిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేస్తా మన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-WAT-SOUTH-06-2025, తేదీ. 16.04.2025

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఇంజనీరు/సౌత్/వాల్తేరు వారి పరిధిలో కోరుకొండ-దువ్వాడ స్టేషన్ల మధ్యన మెయిన్ లైను పైన మరియు వాల్తేరు మార్షలింగ్ యార్డు & VSPS యార్డు లైన్లు 44.918 TKM-BCM తోటి ప్లెయిన్ ట్రాక్ డీప్ స్క్రీనింగ్ మరియు ఇతర సంబంధిత పనులు.

**సుమారు పని విలువ:** ₹ 3,24,01,098.81, **బయానా:** ₹ 3,12,000/-, పని పూర్తి చేయు **కాలం:** 12 (పన్నెండు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 08.05.2025న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-66/Q/25-26

# మండలంలో పదవ తరగతి ఫలితాలలో 429 మంది ఉత్తీర్ణత

**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 470 మంది విద్యార్థులకు గాను 429 మంది ఉత్తీర్ణత పొందినట్లు ఏ టి డబ్ల్యు ఓ క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం వచ్చిన ఫలితాలలో రావణా పల్లి ఆశ్రమికొన్నత పాఠశాల నుండి కూడా వాసవి 512, మార్కులతో మొదటి స్థానం, గడు తూరి నాగలక్ష్మి 504 మార్కులతో ద్వితీయ స్థానం,499 మార్కులతో కొ ర్రా రాణి తృతీయ స్థానం పొందినట్లు తెలిపారు. మండలంలో మొదటి తరగతిలో251 మంది ఉత్తీర్ణత పొందగా,149 మంది, ద్వితీయ క్లాసులో ఉత్తీర్ణత సాధించగా, తృతీయ క్లాసు లో 31 మంది ఉత్తీర్ణత పొందినట్లు ఎ టి డబ్ల్యూ ఓ తెలిపారు. ఏపీ ఆర్ పాఠశాలలో 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 77 మంది ఉచ్ఛిన్నత పొందారు. వీరిలో72 మంది ప్రథమ స్థానం,5 గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. వీరిలో ఎల్ ఎల్ ప్రతాప్ 554 మార్కులతో పాఠశాల టాపర్గా నిలవగా, జన్ని వరుణ్ సిద్ధార్థ 534 మార్కులతో పాఠశాల ద్వితీయ శ్రేణిలో పాస్ అవ్వగా, కె హర్షంత పడాల్ 533 మార్కులతో తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ తెలిపారు.

# మానవత్వమే మార్గంగా డాక్టర్ కందుల సేవా కార్యక్రమాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మానవత్వమే మార్గం, సేవే లక్ష్యం అని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి చేయూత అందిస్తానని

దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

30వ వార్డు కొత్త జాలారిపేటకు చెందిన పుష్పవతి అయిన అమ్మాయి సిహెచ్ హిమబిందుకు పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ

ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా తన సొంత నిధులతో పేదల సేవే పరమార్థంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ విషయంలో ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా కుల మతాలకతీతంగా నియోజకవర్గ మొత్తం తన సేవలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

అటు ప్రభుత్వ పరంగా పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అందరికీ చేరేలా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.

అదే సమయంలో తన సొంత నిధులతో నిర్విరామంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్తులో కూడా తను చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీహరి, అరుణ, దివ్య, వర, శ్రీదేవి, జానకి, ఉమా, కుమారి, కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

**ఒంగోలు:** తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం**

"నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం. వీరయ్య చౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా



రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

**నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం**

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

**పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..**

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ముప్పిడి వెంకటేశ్వరరావును పరామర్శించిన రాజీవ్ కృష్ణ



**(కొవ్వూరు/విశాఖ సమాచారమ్) ప్రతినిధి కొల్లి చిన్నబాబు:-** కొవ్వూరు ముప్పిడి వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా విజయ వాధ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు.. ఈరోజు కొవ్వూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు యస్ . రాజీవ్ కృష్ణ ఆయను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు కూడా ఉన్నారు.

# వారి గడ్డి దగ్ధం 50 వేలు ఆస్తి నష్టం



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రంలోని బుధవారం నాతవరం గ్రామానికి చెందిన గాడి వెంకటరమణ రైతుకు చెందిన వరిగడ్డి మెట్లు కాలిపోవడంతో సుమారు అంచనాగా 50 వేలు ఆస్తి నష్టం జరిగిందని రైతు వాపోతున్నారు.

10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అభినందనలు తెలిపిన మంత్రి డోలా

# పేదల విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** నేడు విడుదలైన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకులాలు, ఎస్సి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు.

593 మార్కులు సాధించిన పెదపావని గురుకుల విద్యార్థిని కవితను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినంది %శీ%చారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో 57 మంది విద్యార్థులు 575 కి పైగా మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించాం. గత 3 ఏళ్ల సగటుతో పోల్చితే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధిస్తూ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలి.

పేదల విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి లోకేశ్ విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదింటి బిడ్డలు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ప్రేక్షకులను అలరించిన నాలుగేళ్ల చిన్నారి లిషిత

# నృత్య్ర ప్రదర్శన



**అనకాపల్లి ( విశాఖ సమాచారమ్):-** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 26వ రోజు మంగళ వారం. రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు హరిణి కూచిపూడి అకాడమీ భీమిలి, నాట్యా చారినీ హరిణి, గుంటూరు ఆరుద్ర కళాక్షేత్రం శాస్త్రీయ నృత్య ప్రదర్శన, కూచిపూడి రాజేష్ వారి చిన్నారుల ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాలుగేళ్ల లిషిత అనే చిన్నారి చేసిన కూచిపూడి నృత్యం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా చందనాల ప్రసాద్, కే కోటారావు, తాకాసి సత్యం దొర, వెలగా కాశీపతి, వేలం రామారావు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. . అనంతరం కళాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుమాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కళాకారులను ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. సాంప్రదాయ కళల పట్ల రామకృష్ణ కున్న అభిరుచి అమోఘం అన్నారు. జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబికా దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ ధర్మకర్తలు, రాష్ట్ర గవర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ,నిర్వాహకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి లు పాల్గొన్నారు.

# కార్యకర్తలు వెంటే ఉంటారు పైల ప్రసాదరావు : జీకే

**దేవరాపల్లి, విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** పైలా ఫోన్ ఎత్తలేదనడం పైలా నమ్ముకున్న కార్యకర్తలు ఇబ్బంది లో వున్నారనడం లో ఏమాత్రం వాస్తవం లేదు. మాడుగుల నియోజకవర్గం లొ కార్యకర్తలు కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఉన్నారు. పైలా నమ్ముకున్న కార్యకర్తలు ఇబ్బంది పడటానికి పైలా ప్రసాదరావు ఎప్పుడూ పార్టీ ని మోసం చేయలేదు పార్టీ దగ్గర ఎటువంటి డబ్బులు డిమాండ్ చేయలేదు పార్టీ టిక్కెట్ కేటాయించి 20 రోజులు ప్రచారం చేసిన తరువాత టిక్కెట్ మార్చిన పార్టీ నిర్ణయానికే కట్టుబడి వున్నారు తప్ప ఎటువంటి తప్పు చేయలేదు. పార్టీ కోసం పైలా కోట్ల రూపాయలు ఖర్చు చేశారు తప్ప పార్టీ నుంచి ఎప్పుడూ రూపాయి ఆశించలేదు. అలాంటప్పుడు పార్టీని మోసం చేయలేనప్పుడు పైలా ని ఎందుకు ఇబ్బంది పెడుతుంది పైలా అనుచరులు ని ఎందుకు ఇబ్బంది పెడుతుంది పైలా అనుచరులు



ఎవరు ఇబ్బంది పడలేదు పడరు కూడా పైలా అనుచరులు ను కాపాడుకోవడానికి పైలా కు అధికారం తొ సంబంధం లేదు గత 15 సంవత్సరాలనుండి ఆయనను నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్త ఇబ్బంది పడలేదు పార్టీ అది కారం లేనప్పుడు 2019 నుంచి 2024 వరకు ఎన్నో కేసులు పెట్టుకొని ఇక్కడ వున్నా డిప్యూటీ సీఎం పై నిరంతరం పోరడుతూ 2024 లొ మాడుగుల కోటలో లొ పార్టీ జెండా నిలబెట్టారు అధికారం లేనప్పుడే నిత్యం ప్రజలు లొ ఉంటూ వారి కష్టాలు తీరుస్తూ పండగలకు, గుడిలికి, బడలుకు, కష్టాల్లో వున్న కార్యకర్తలుకు కోట్ల లొ డబ్బులు సహాయం చేస్తూ పార్టీని నిలబెట్టారు ఈరోజు పార్టీ నిర్ణయం మేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు వున్నారు ఆయనకే తన అనుచరులు ను అప్పగించి తాను పని తాను చేసుకుంటున్నారు అది చూసి ఓర్వలేక పార్టీ లొ అంతర్గత కుమ్ములాటలు తేవాలని మీరు ఎన్ని తప్పుడు రాతలు రాసిన కార్యకర్తలు నమ్మరు నిజంగా పైలా మమ్మల్ని పట్టించుకో పోతే మేమే రోడ్డెక్కుతాం కాని పైలా ఇప్పటికి మమ్మల్ని స్వంత కుటంబ సభ్యులు ల చూసుకుంటారు. అయన టిక్కెట్ మార్చిన వెంటనే అయన అనుచరులు ను బండారుకి అప్పగించారు దయచేసి తప్పుడు రాతలు రాయకండి వాస్తవాలు ఉంటే రాయండి...... పైలా యువసేన మండల అధ్యక్షులు గ్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.

# నాపై కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి నువ్వు రెడీగా ఉన్నావా : డిప్యూటీ మేయర్

- నాపై పీతల మూర్తి యాదవ్ ఆరోపణలు అక్రమాస్తులు ఉన్నాయని లేనిది విచారణ జరపాలని ఇప్పటికే విశాఖ జిల్లా కలెక్టర్ కోరాం.
- ఉదయం ప్రెస్ మీట్లు, సాయంత్రం హొటల్లో సెటిల్మెంట్లు...
- పీతల మూర్తివి బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు..
- -ఆరోపించిన డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ స్థానిక జీవీఎంసీ 22 వ వార్డును కార్పొరేటర్ పీతల మూర్తిగాలికి వదిలేసి ఉదయం పూట రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు కుంభకోణాలు చేస్తున్నారని అందరి మీద ప్రెస్ మీట్లు పెడుతూ, సాయంత్రం వేళల్లో స్టార్ హొటల్లో సెటిల్మెంట్ చేసుకుంటున్నారని డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ ఆరోపించారు. బుధవారం ఉదయం నగరంలోని హొటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీతల మూర్తి త్వరలో ప్రధాని, రాష్ట్రపతిపై కూడా ఆరోపిస్తూ ప్రెస్ మీట్ లు పెడతారేమో అని ఎద్దేవా చేశారు. 2007లో తాను కార్పొరేటర్ గా 1000 ఓట్లతో గెలిచానని, తర్వాత వైసీపీలో మరలా కార్పొరేటర్ గా గెలిచి డిప్యూటీ మేయర్ అయినట్టు తెలిపారు. బికారిగా తిరుగుతుంటే మూర్తిని యూత్ కాంగ్రెస్ లో పెట్టించింది తానే అని, నీతి నిజాయితీ అంటాడని ఒకే వార్డ్ లో పోటీ చేద్దాం, ఎవరి వైపు ప్రజల ఓటు పడుతుందో చూద్దామా అని సవాల్



విసిరారు. ప్రభుత్వం భూములు అన్ని ఆక్రమణలు చేశానని ఆరోపించాడని, దానిమీద విచారణ చేయమని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించానన్నారు. జీవీఎంసీ మూడు మతాల శ్మశానం చెందిన స్థలం అభివృద్ధి చేశామని తెలిపారు.

మహేష్ అనే వ్యక్తి దగ్గర 5 లక్షలు విలువ చేసే స్థలం రూ. రూ.50 లక్షలు తీసుకున్నానని ఆధారాలు లేకుండా మూర్తి మాట్లాడుతున్నారని చెప్పారు.

ఆనందపురంలో వాటర్ ప్లాంట్ చెల్లి పేరు మీద పెట్టి అదే స్టలం మూర్తి కబ్జా చేశాడని ఆరోపించారు. స్పా మసాజ్, యోగ సెంటర్ లకి మంకి కాప్ వేసుకొని మూర్తి ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు.

వేల కోట్ల టిటిఆర్ ల గురించి మాట్లాడి హొటల్స్ లో లాలూచి కుదుర్చుకుంటారని ఆరోపించారు. నా పాస్పోర్ట్ సీజ్ అని చెప్తున్నాడని,

కొన్ని రోజుల క్రితమే అమెరికాకి వెళ్లి వచ్చానని, త్వరలో తానా సభలకు వెళ్తున్నానన్నారు. తాను 150 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చానని అబద్ధం మాటలు మాట్లాడుతున్నారన్నారు.

ప్రభుత్వం మహిళా డాక్టర్ సాలరీ కార్డు జేబులో పెట్టుకొని జల్సాలు చేస్తున్నాడని, ప్రతి ప్రాంతంలో ఒక్కొక ఇంటిని మెయింటైన్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఎండాడలోని స్కై టవర్స్ బిల్డర్స్ ని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దండుకోలేదా అని మూర్తిని అడిగారు. చెప్పులు లేకుండా డ్రైవర్ ఉద్యోగం కోసం తిరిగానని తనని అంటున్నాడని, మోడీ లాంటి మహా నాయకుడు చాయ్ అమ్ముకొని వచ్చారని,

అందులో తప్పేముందన్నారు.

తన వార్డులోనే ఓ మహిళ దగ్గర 90 తులాల బంగారం, 30 లక్షలు దోచున్నాడని కమీషనర్ కి కూడా ఫిర్యాదు అందిందని తెలిపారు. ఆనందపురం మండలం గిడిజాల గ్రామనికి చెందిన ప్రాంతం సర్వే నెం. 332/1 1.24 సెంట్లు, 332/2 లో సుమారు 7.03 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసాననే ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ప్రభుత్వ భూములను ఆక్రమించినట్టు రుజువు ఐతే, వాటిపై తగు విచారణ జరిపించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. వార్డులోని చిరు వ్యాపారులను సామాన్యులను నీడ లేకుండా చేస్తున్న పీతల మూర్తికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, వైసీపీ నాయకులు గోలగాని శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, ఒమ్మి చిన్నరావు, కోరుకొండ స్వాతి, శశికళ, మొల్లి అప్పారావు, ముప్వల సురేష్ పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో శ్రీ విజేత నూరు శాతం ఉత్తీర్ణత



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):-** ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ తెలిపారు. ఎ. అమూల్య 533, పి సురేంద్ర నాయుడు 529, సి ఎచ్ సంజయ్ కుమార్ 522, ఎం హేమంత్ వర్ధన్ 519, వి వినోద్ 361, టి గణపతి 271 సాధించగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

2nd pages.qxd 4/23/2025 8:53 PM Page 6



## అంగన్వాడీ కేంద్రాలకు డస్ట్ బిన్స్ పంపిణీ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** రావికమతం మండలం కవగుంట గ్రామపంచాయతీ పరిధిలో గల కవగుంట, బుడ్డి బంద గ్రామాల రెండు అంగన్వాడీ కేంద్రాలకు ఒక్కొక్క అంగన్వాడీకి నాలుగు డస్ట్ బిన్లు చొప్పున సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, కార్యదర్శి రాజబాబు చేతుల మీదుగా బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకే కాకుండా అంగన్వాడీ కేంద్రాలకు కూడా తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండేందుకుగాను డస్ట బిన్లు లను పంపిణీ చేయడం జరిగింది. వాటిని అంగన్వాడీ కేంద్రాల నిర్వహకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ డస్ట్ బిన్ లు ద్వారా నింపిన చెత్తాచెదారాన్ని గ్రీన్ అంబాసిడర్ లు ద్వారా డబ్బింగ్ యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలవకుండా ఆశ నాగమణి,గుడ్డిబంద ఆశ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక కమిటీలలో చోటు

## టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు



**వి.మాడుగుల (విశాఖ సమాచారమ్) :-** తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక కమిటీలలో చోటు ఉంటుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాకినాడకు చెందిన వాసిరెడ్డి ఏసుదాసు రాష్ట్ర జేపీసీ అధ్యక్షుడిగా ఉన్న ఆయనను మాడుగుల నియోజకవర్గ అబ్జర్వర్ తెలుగుదేశం పార్టీ నియమించిన ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి ముందుగా మండల స్థాయి కమిటీలు మరియు స్థానిక కమిటీలు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి మహానాడులో రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకు నెలాఖరిలోగా ఈ కమిటీలన్నీ పూర్తి చేస్తామని ఏసుదాసు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నలభై మూడు సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీగా నిలదొక్కుకుంటూ, స్వచ్ఛందంగా కోటి మంది సభ్యత్వాలు గల పార్టీగా కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈసారి ప్రత్యేకంగా మహానాడు కార్యక్రమం కడపలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మాడుగుల మండలం 29 పంచాయతీలకు గాను గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కమిటీలో 12 మంది సభ్యులు తో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిటీలను పూర్తిచేసుకుని కడపలో జరగబోయే మహానాడును విజయవంతం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, కేజే పురం ఎంపీటీసీ బీశెట్టి శ్రీను, అలమండ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి “వాసుపల్లి” రూ.5000 విరాళం

### కృతజ్ఞతలు తెలియజేసిన కమిటీ సభ్యులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డు కన్వరి బెల్ట్ వద్ద గల శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో కమిటీ సభ్యులకు సొంత నిధులతో నగదును అందజేశారు. దక్షిణ నియోజకవర్గంలో జరిగే సేవా కార్యక్రమాలకు ముందుండే వాసుపల్లి గణేష్ కుమార్ భక్తులకు అందించనున్న ప్రసాదానికి విరాళం ఇవ్వడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ప్రధానమైనదని, బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలని, ఆకలి చావుల లేని సమాజం కావాలన్నారు. సమసమాజ స్థాపన నిర్మాణానికి అంబేద్కర్ చూపిన బాటలో వైసిపి నడుస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీ ఎ రావు, గంగరాజు, నాయుడు, నర్సింగ్ రావు, రేఖ నాయుడు, సత్యవమ్మ, మాధురి, రమణమ్మ, రామలక్ష్మి, వై. జయ లక్ష్మి, జే శ్రీను, గనగళ్ల రామరాజు, వాసు పాల్గొన్నారు.

# యూనిసెఫ్ సమావేశం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** బుధవారం “మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో “వేసవి సెలవుల కోసం నిర్దిష్ట థీమ్‌లపై కౌమారదశలో ఉన్నవారికి సాధికారత కల్పించేందుకు ప్రత్యేక కార్యకలాపాల క్యాలెండర్ ను” రూపొందించి యునిసెఫ్ వారి సహకారంతో విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల డీసీపీఓఎస్, సీడీపీఓఎస్, జిల్లా స్థాయి నోడల్ వ్యక్తులను ఆర్కెఎస్‌కె, ఎస్ఇఆర్‌పి మరియు జి.ఎస్.డబ్ల్యు.ఎస్ (ఎం.ఎస్.కెలు) నుండి వేసవి సెలవుల కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రాంతీయ వర్క్ షాప్ ను జిల్లా పరిషత్ హాల్, విశాఖపట్నం నందు నిర్వహించడమైనది , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా మహిళాశిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి ఐఏఎస్ హాజరైనారు, మహిళాశిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్, జి.చిన్మయిదేవి, విశాఖపట్నం ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జయదేవి, అనకాపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యకుమారి, ఆర్ఎంఓ డాక్టర్ సమత, సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరి, యు.ని.సెఫ్ ప్రతినిది మురళి కృష్ణ, డిసిపిఓలు, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు జిల్లా స్థాయి నోడల్ ఆఫీసర్ లు మరియు ఐసిపిఎస్ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరవడమైనది.

## మా ఇంటికి కొత్త స్మార్ట్ మీటర్లు వద్దు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మా ఇంటికి కొత్త స్మార్ట్ మీటర్లు వద్దు అనే కరపత్రాన్ని సిపిఎం విడుదల చేసింది. మంగళవారం మండల కేంద్రం లో బస్ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ కరెంట్ మీటర్ వద్దు పాత మీటర్లే ముద్దు అంటూ నినాదాలు చేసి పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంచబోమని మా ప్రభుత్వం వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి హామీ ఇచ్చింది స్మార్ట్ మీటర్లు వద్దని పెడితే పగలగొట్టండి అని ప్రతిపక్షంలో ఉండగా లోకేష్ పిలుపు నిచ్చారు అని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం షాపులకు ఇల్లులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు మన కరెంటు బిల్లులో 15 వేల రూపాయలు వాయిదాలు పద్ధతిలో వసూలు చేస్తామని డిమాండ్ బట్టి రాత్రిపూట ఎక్కువ చార్జీలు వసూలు చేస్తారని ఈ ఒప్పందం చేసుకోవడానికి తోలి నుండి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట పబ్లిక్ హీరింగ్ సందర్భంలో కరెంటు చార్జీలు పెంచొద్దని తెలియజేసిన సెకి ఒప్పందం సోలార్ విద్యుత్ యూనిట్ 1. 99 రూపాయలకి టెండర్లు పాడిన సెకి తో 2 రూపాయల 49 పైసలకి ఒప్పందం చేసుకున్నారు. దీని వలన ప్రజలపై కరెంటు చార్జీలు భారం పెరుగుతుంది 2022 - 23 వాడుకున్న కరెంటు ఆనాడు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో 15.48 కోట్ల రూపాయలు భారం వేయడం దుర్మార్గం అంటూ చార్జీలు పెంపు ఇటు స్మార్ట్ మీటర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి అన్నారు. అందుకే పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజలు అందరూ ప్రభుత్వాలను నిలదీయాలి స్మార్ట్ మీటర్లు ఆపాలని పెంచిన చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని జరిగే పోరాటాల్లో ప్రజలందరూ కూడా భాగస్వామి కావాలని కోరారు ఈ క్రమంలో కర్రీ నాగరాజు,గాలి కిరణ్ కుమార్, షేక్ చాందిని, మహేష్, పెంటోజి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం లో పార్టీ జెండాను అవనతం చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ జెండాను అవనతం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమని అమాయకులపై దాడులు అగమనీయమని ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పర్యావరణ వేత్త, ఈస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బోలిశెట్టి సత్యనారాయణ, సౌత్ పాయింట్ అఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు బేశెట్టి వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహమ్మద్ షాదిక్, దల్లి గోవిందరెడ్డి, పీతల మూర్తి యాదవ్, ఉష శ్రీ, మేరీ జోన్స్, మహిళ కోఆర్డినేటర్ సారని దేవి, జనసేన పార్టీ పెద్దలు గోపి కృష్ణ, నారా నాగేశ్వరావు, కోసూరి శ్రీనివాస్, శ్రీనివాస్ పట్నాయక్, సత్యనారాయణ, మర్రివేముల శ్రీనివాస్, సతీష్ , జనసేన వార్డ్ అధ్యక్షులు, జనసేన వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జి.వో.నెం.3పై ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకువచ్చి గిరిజన స్పెషల్ డిఎస్సీకి కూడా వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. మెగా డిఎస్సీ పూర్తయ్యాక జివో నెం.3 పై ఆలోచిస్తామని మంత్రి సంధ్యా రాణి చెప్పడం ఆదివాసీ యువతను నిరాశకు గురిచేసింది అని,30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే మెగా డిఎస్సీ పేరుతో 16,344 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో మన్యం, అల్లూరి రెండు జిల్లాల్లో 889 పోస్టులు ఉంటే గిరిజనులకు దక్కేవి కేవలం 45 పోస్టులే.1/70 చట్టం పరిధిలో నోటిఫై ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉద్యోగాల్లో 100% గిరిజనులకే ఇవ్వాలి. దానికోసమే గతంలో జివో నెం.3 అమలు చేశారు. దానిని కోర్టు రద్దు చేశాక ఐదేళ్ళ నుండి ఆందోళన లు చేస్తున్నా ఇప్పటికీ పునరుద్దరించలేదు. ఎన్నికల్లో చంద్రబాబు చేసిన వాగ్దానానికి అతీగతీ లేదు.

ఇప్పటికైనా ప్రత్యేక డిఎస్సీని ప్రకటించాలి. మెగా డిఎస్సీకి ముందే ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లుగానే జి.వో.నెం.3పై కూడా ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకురావాలి. గిరిజన యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాల్ని కల్పించాలి. ఆదివాసీ యువత, ఉపాధి అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ది ఉన్నా వెంటనే ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలి.

మెగా డిఎస్సీలో అభ్యర్థులల అర్హతల్లో మార్పులు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో అభ్యర్థుల అభ్యర్థన మేరకు వయో పరిమితిని 47 సంవత్సరాలు పెంచాలని కోరుతున్నాము. గతంలో అనేకసార్లు నిరుద్యోగులు ఆందోళనలు కూడా చేశారు. టిడిపి కూడా వీటిని బలపర్చింది. వాటిని పరిగణనలోకి తీసుకొని వయో పరిమితి సడలించాలని కోరారు.. బిపిఈడి చదివి మెమోలు రాని వారికి కూడా గతంలో మాదిరి అవకాశం కల్పించాలి. ల్కైబేరియన్ పోస్టులను కూడా ఈ డిఎస్సీలో కలిపి లేదా ప్రత్యేక నోటిఫికేషన్కైనా వెంటనే విడుదల చేయాలని కోరారు.సిలబస్ విస్తృత దృష్ట్యా పరీక్ష 45 రోజులకు కాకుండా 90 రోజులు సమయం ఇవ్వాలని, డిగ్రీలో అభ్యర్థులకు కనీస మార్కులు ఓసీలకు 50%, బిసి, ఎస్సీ, ఎస్టీలకు 45% ఉండాలన్న నూతన నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.

అభ్యర్థుల విజ్ఞప్తులపై పరిశీలన చేసి ఈ డిఎస్సీ ప్రక్రియ పూర్తి చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు.

## భారత దేశంలో 83% పన్నీర్ కల్తీనే .. ఇలా చెక్ చేయండి...



శాకాహార ప్రియులకు ఎంతో ఇష్టమైన ‘పన్నీర్’ ఇప్పుడు భారతదేశంలో అత్యంత కల్తీ ఆహార ఉత్పత్తిగా మారింది. ప్రస్తుతం 83% పన్నీర్ కల్తీ అని, అందులో 40శాతం వాటిని ఏ జంతువు తినకూడదని తాజా నివేదికలో వెల్లడైంది. ఈ క్రమంలో కల్తీ పన్నీర్ ను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. ఉడకబెట్టిన పన్నీర్ పై రెండు చుక్కల అయోడిన్ డ్రాప్స్ వేయాలి. నీలి రంగులోకి మారితే అది ఫేక్. నిజమైనవి తెలుపు లేదా లైట్ ఆరెంజ్ లోకి మారుతుంది.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముసిడివాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు. పాఠశాల టాపర్ గా నిలిచిన ఆర్సి వెంకట జయ 600/595, పల్లా అనుష్క 600/592, డి మహేశ్వరి 600/585 మార్కులు సాధించారు. పాఠశాలలో 85 మంది విద్యార్థులకు 500 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల టాపర్ గా నిలిచిన ముగ్గురు విద్యార్థులను సర్పంచ్ కుమారుడు కబడ్డీ అప్పారావు పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. పాస్ అయిన విద్యార్థిని,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ ఉరికూటి సింహాచలం,పల్లా వెంకునాయుడు, బార్ల వెంకునాయుడు,దాలిబోయిన అప్పలరాజు, కలవలపల్లి సత్యనారాయణ, ముగుండ కిరణ్,అగ్రి గోల్డ్ రాజు,. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో పనుల్లో పాల్గొన్న నాయకులు




**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఉపాధి హామీకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొని ఉపాధి హామీ కూలీలకు పలు సూచనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిలేని కూలీలకు వంద రోజులు పాటు ఉపాధి కల్పించడం జరిగిందని ప్రస్తుత వేసవికాలంలో ఎటువంటి పొలం పనులు వ్యవసాయ పనులు ఉండవు కావున ఈ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుకులు సూర్యనారాయణ, మేదినాయుడు, నాగేశ్వర్రావు, ఉవతనాయకులు నాగేశ్వరావు, గంజివేంకటరమణ, ,కె,వి,సత్యనారాయణ,పి రమణబాబు, ,పులగాయల సత్యనారాయణ,ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా దిగొచ్చిన బంగారం ధరలు

## దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి



**దిల్లీ:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.

మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.

చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. “వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు” అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## గోమంగి పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు లేనట్టేనా?

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

**జి. మాడుగుల/పెదబయలు, (విశాఖ సమాచారమ్):-** పెదబయలు మండలం గోమంగి పంచాయతీ సెక్రెటరీ మూడు నెలలకు విధులకు డుమ్మా కొడుతున్నారాని విధులకు రావటం లేదని సర్పంచ్ వార్డు మెంబర్లు పీసా గ్రామ సభ నాయకులు గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేయటం అధికారులకు ఫిర్యాదు చేయటం, పత్రికల్లో రావటం, తెలిసిందే, కానీ నేటి వరకు ఆ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. పంచాయతీ కార్యదర్శి విధులకు రాకపోవడంతో, పుట్టిన ధృవపత్రాలు, మరణ ధ్రువపత్రాలు, కుల, ఆదాయం పత్రాలు జారీ విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పంచాయతీ సెక్రెటరీ పై తక్షణమే చర్యలు తీసుకొని కొత్త సెక్రెటరీ నియమించాలని పంచాయతీ ప్రజలు గొగ్గలు పెడుతున్న అధికారులు నేటికీ చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. చిన్న అదునుగా భావించి చర్యలు తీసుకునే అధికారులు మూడు నెలలుగా విధులకు డుమ్మా కొడుతూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్న సెక్రటరీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే ఆ పంచాయతీలో మరొక సెక్రెటరీని నియమించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అక్రమ మద్యం 13 సీసాలు స్వాధీనం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** అసిస్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు ఆదేశములు మేరకు ఎన్ఫోర్స్మెంట్ సి ఐ ఇందిరా దేవి,ఎస్ ఐ ఎమ్ రమణ మరియు సిబ్బంది మెరకముడిదం మండలం లొ గోపన్న వలస గ్రామం లో కోలా తిరపతి ని 13బాటిల్స్ తో పట్టుకుని,కేసు నమోదు చేయడం జరిగింది.తదుపరి విచారణ కొరకు కేసు ను ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ చీపురుపల్లి కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది.రైడ్ లో హెచ్ సి శ్రీధర్ ఈసీ వి యమ్. నాయుడు,జనార్దన్ పాల్గొన్నారు.

# పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

**ఏలూరు/నూజివీడు, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

2nd pages.qxd 4/23/2025 8:53 PM Page 7



## పది ఫలితాలలో సత్తా చాటిన అనకాపల్లి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. ఎస్. సంజయ్ 573 మార్కులతో ప్రథమ స్థానంలో, రెండో స్థానంలో నిలిచారు 562 మార్కులతో బర్ల యశ్వంత్, 562 కె. రోహిత్ మూడో స్థానంలో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 65 మంది విద్యార్థులు తమ గురుకులం నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయగా, 20 మంది విద్యార్థులకు 500 మార్కులు దాటి వచ్చాయని, విద్యార్థులు అందరూ కూడా పదో తరగతి పరీక్షలు 100% ఉత్తీర్ణత పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రుల కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కర్రి గంగాధర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొర్లె నాయుడు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## "జాతీయ రహదారుల భద్రత నిరంతర ప్రక్రియ" - డాక్టర్ సి.ఎం.రమేష్, ఎంపీ అనకాపల్లి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల జరిగిన లోక్ సభ సమావేశాలలో రూల్ 377 కింద అనకాపల్లి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారుల (నేషనల్ హైవేస్) పై ఉన్న బ్లాక్ స్పాట్‌లను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందని లోక్ సభ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ చర్చించిన అంశంపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్తా వివరణాత్మకమైన లేఖ వ్రాశారు. జాతీయ రహదారుల భద్రత, విస్తరణ, రహదారుల హోదా పెంపు అనేది ఒక నిరంతర ప్రక్రియ, ప్రాజెక్టులలో అంతర్భాగంగా తీసుకోబడుతుందని, జాతీయ రహదారులలో జంక్షన్ల అభివృద్ధి, వెహికల్ అండర్‌పాస్ నిర్మాణం, ఫ్లైఓవర్, క్రాష్ బారియర్‌ల ఏర్పాటు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, జామెట్రిక్‌ల మెరుగుదల తదితర పనులు రహదారి భద్రతను మరింత మెరుగుపరచడానికి, సైట్ పరిస్థితులకు అనుగుణంగా జాతీయ రహదారుల శాఖ చర్యలు చేపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారులలో ధృవీకరించబడిన 36 బ్లాక్‌స్పాట్‌లలో, 27 బ్లాక్‌స్పాట్‌లు శాశ్వతంగా సరిచేసి మిగిలిన పనులు అమలులో ఉన్నాయి అని తెలియజేసినందుకు కేంద్ర సహాయ మంత్రి ఆజయ్ తమ్తా కు ఎంపీ సి.ఎం. రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినిలు విజయ ధుందుభి




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** పది ఫలితాల్లో మండలం లోని వడ్డాది కేజీబీవీ కేజీబీవీ విద్యార్థినిలు విజయ ధుందుభీ మోగించారు. బుధవారం విడుదల అయిన పది పరీక్ష ఫలితాల్లో పరీక్ష రాసిన 40 మంది విద్యార్థినుల్లో 39 మంది పాస్ అయి 98 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్‌ఓ అన్నపూర్ణ తెలిపారు. పాఠశాల కు చెందిన కె. శ్రీ లాస్య 560 మార్కులు తో మొదటి ర్యాంక్, ఎం. కృష్ణవేణి, పి. మౌనిక 550 మార్కులు తో ద్వితీయ ర్యాంక్, ఎన్. హేమ, ఏ. దివ్యవాణి లు 541 మార్కులు తో తృతీయ రంకులు సాధించగా 22 మంది 500 మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా నివారించాలని పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐ.పీ.ఎస్., రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్, సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు.

గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు.

తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న ఎన్‌బిడబ్ల్యూలు (నాన్ బెయిలబుల్ వారెంట్లు) వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.

గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు.

నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో డీఐజీ గారితో పాటు జిల్లా ఎస్పీలు శ్రీ తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్యానికి, విషయ పరిజ్ఞానానికి పుస్తకాలే వారధులు

- ఏయూ సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం
- ఎస్సార్ రంగనాథన్ విగ్రహానికి నివాళులర్పించిన లైబ్రేరియన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మానవ వనరుల్లో నైపుణ్యం పెంపుకు , విషయ పరిజ్ఞానానికి ప్రాచీన కాలం నుంచి పుస్తకాలే వారధులుగా నిలుస్తున్నాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఎస్. కృష్ణ సెంట్రల్ లైబ్రరీ చీఫ్ లైబ్రరీన్ ఆచార్య పి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని లైబ్రరీ ఆవరణలో బుధవారం వేడుకలు నిర్వహించారు. తొలుతా లైబ్రరీలోని ఎస్సార్ రంగనాథన్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేవలం పుస్తకాలను కొని చదవడానికి మాత్రమే ప్రపంచ పుస్తక దినోత్సవం కాదన్నారు. వీరసం యొక్క సంస్కృతిని ప్రోత్సహించడానికి, రచయితలను గౌరవించడానికి, మరియు జ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచడానికి ఉద్దేశించబడిందన్నారు. మనం ప్రతిరోజు అనేక రకాల సమాచారాన్ని చూస్తున్నామని అయితే పుస్తకాల సమాచారానికి ఒక నిర్మాణాన్ని కమైన మరియు లోకిక దృక్పథాన్ని ఉందన్నారు. ఒక పుస్తకాన్ని చదవడం అంటే ఒక రచయిత యొక్క ఆలోచనలతో లోతైన అవగాహన పొందడమే నన్నారు. మంచి రచయితల యొక్క రచనలను చదవడం ద్వారా స్వంత రచన శైలిని కూడా యువత మెరుగుపరచుకోవచ్చు. పుస్తకాలు మనకు నూతన విషయాలను, నూతన ఆలోచనలను అందిస్తాయన్నారు. విభిన్న ఆలోచనా విధానాలను, దృక్పథాలను ప్రోత్సహిస్తాయన్నారు. మనలో సృజనాత్మకతను పెంచుతాయన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదని ఇది ఒక నిరంతర ప్రక్రియగా నిలవాలని ఆకాంక్షించారు. పుస్తక విజ్ఞాన విశిష్టమైనది కాబట్టే సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ పుస్తకాలు కొన్న ప్రాధాన్యం ఎప్పుడూ తగ్గలేదు అన్నారు. యువత సాంకేతికతను అందుగుచ్చుకుంటూనే పుస్తక విజ్ఞానాన్ని ఒడిసిపట్టే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఏపీ పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్ ను జాతీయ గ్రిడ్ కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. ఆర్‌ఈఎంజెడ్ ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్ పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్ కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

## జేడీ ఫౌండేషన్ నిధులతో ఇంకుడు గుంతలు నిర్మాణం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాజువాక మరియూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడుపూరు ఈరెండు ప్రాంతాల్లో నిర్మించిన ఇంకుడు గుంతలను పాఠశాల యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. ముందుగా గాజువాక హై స్కూల్ లోపల నిర్మించిన ఇంకుడుగుంతల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి పాఠశాల ప్రధానోపాధ్యాయుని శ్రీమతి ప్రశాంతికి ఇంకుడుగుంత ఫొటోస్ తో కూడిన బుక్లెట్ అందజేయడం జరిగింది అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడుపూరు స్కూల్ లోపల నిర్మించిన ఇంకుడుగుంత ప్రయోజనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది ఈసందర్భంగా పాఠశాల ప్రధనోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో ఇంకుడుగుంతల ఆవశ్యకత ఎంతైనా ఉందని దీనిని మా స్కూల్లో ఏర్పాటు చేయడం జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపకలు వి.వి.లక్ష్మీనారాయణకి ధన్యవాదాలు తెలిపారు ఇంకుడుగుంత ఫొటోస్ తో కూడిన బుక్లెట్ ను హెచ్.ఎం.కి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్కూల్ టీచర్స్ , జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సంపత్ వినాయక టెంపుల్ వద్ద శ్రీ విజయ దుర్గ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఈరోజు చలివేంద్రం ను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ.. ప్రారంభించారులి ఈ సందర్భంగా పాదాచర్లకు మజ్జిగ పంపిణీ చేశారు వాతావరణ మార్పుల భాగంగా వేసవి ప్రతాపం తీవ్ర రూపం దాల్చిందని ఇటువంటి సమయంలో ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు ప్రజలకు దాహార్తి తెచ్చేందుకు మజ్జిగ తో కూడిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సమాజం పట్ల సేవా భావాలతో ప్రతిరోజు ఇటువంటి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందాయమని అన్నారు

ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ట్రాఫిక్ ఏఎస్ఐ. సిహెచ్. వెంకటరావు ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవిందా. విజయదుర్గా ఆటో స్టాండ్ అధ్యక్షులు అడ్డూరి శంకర్. సెక్రటరీ నాని.చంటి. రవి. రాజు సభ్యులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## ఉడిపి షిప్‌యార్డ్‌లో సూపర్‌వైజరీ పోస్టులు




కర్ణాటక రాష్ట్రం మాల్పేలోని ఉడిపి కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సీఎస్ఎల్.. ఒప్పంద ప్రాతిపదికన కింది సూపర్‌వైజరీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టుల వివరాలు:**

1. సూపర్‌వైజర్ (మెకానికల్)- 10
2. సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్)- 05
3. సూపర్‌వైజర్ (పెయింటింగ్)- 02
4. సూపర్‌వైజర్ (హెచ్ఎస్ఈ)- 01

మొత్తం ఖాళీల సంఖ్య: 18

అర్హతలు: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో, ట్రేడులో ఐటీఐ, ఇంజినీరింగ్ డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.

వయోపరిమితి: దరఖాస్తు చివరి తేదీ నాటికి 45 ఏళ్లు మించకూడదు.

%ఖూం%: యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఖాళీలు

జీతం: నెలకు మొదటి ఏడాది రూ.40,650బీ రెండో ఏడాది రూ.41,490బీ మూడో ఏడాది రూ.42,355బీ నాలుగో ఏడాది రూ.43,246బీ ఐదో ఏడాది రూ.44,164.

ఎంపిక విధానం: రాత పరీక్ష, పవర్ పాయింట్ ప్రెజెటెంషన్ తదితరాల ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.300 ఎస్సీ/ ఎస్టీ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: 12-05-2025.

## డి.ఎస్సీ కరెంట్ ఎఫైర్స్

1. ఆదాయపు పన్ను బిల్లు, 2025, వర్చువల్ డిజిటల్ ఆస్తులను (వీడీఏలు) ఏ రకమైన ఆస్తిగా వర్గీకరిస్తుంది?

జ: మూల ధన ఆస్తి

2. 'ఈట్ రైట్ ఇండియా ఉద్యమం' ఏ నియంత్రణ సంస్థకు సంబంధించినది?

జ : భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ మరియు (ఎఫ్ఎస్ఎస్ఏఐ)

3. 10,000 ఎఫ్‌పీఓ2 ప్రోత్సహించడానికి 2020లో ఏ ప్రభుత్వ పథకాన్ని ప్రారంభించారు?

జ :ఎఫ్‌పీఓల ఏర్పాటు మరియు ప్రమోషన్ కోసం కేంద్ర రంగ పథకం

4. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎంత శాతం మంది భారతీయులు హిందీని తమ మాతృభాషగా నివేదించారు?

జ : 43.63%

5. బ్లూ ఘోస్ట్ మిషన్ ఏ నాసా కార్యక్రమంలో భాగం?

జ: కమర్షియల్ లూనార్ పేలోడ్ సర్వీసెస్ ( సీఎల్‌పీఎస్)

6. ధోలావీరా ఏ పురాతన నాగరికతతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది?

జ : మెసొపొటేమియా నాగరికత

7. నాటక ప్రదర్శనల (డ్రమటిక్ పర్ఫార్మన్స్) చట్టం, 1876 ఎందుకు ప్రవేశపెట్టబడింది?

జ: దేశద్రోహం లేదా పరిగణించబడే పరిమితం చేయడం

8. భారతదేశంలో ఊబకాయంగా వర్గీకరించడానికి బిఎంఐ పరిమితి ఎంత?

జ :25 కిలోలు/మీ2

9. కేరళలో ఇటీవల రెండు కొత్త జాతుల జంపింగ్ స్పైడర్లను కనుగొన్న ప్రదేశం ఏ అభయారణ్యంలో ఉంది ?

జ: షెందుర్ని వన్యప్రాణుల అభయారణ్యం

10. షెందుర్నీ వన్యప్రాణుల అభయారణ్యంలో అంతరించి పోతున్న ఏ జాతి జీవులు కనిపిస్తాయి?

జ: సింహ తోక గల మకాక్, లయన్ టెయిల్డ్ మకాక్

11. 2024 జూలై - సెప్టెంబర్ మధ్య కాలానికి విడుదల చేసిన త్రైమాసిక 24వ క్రమానుగత కార్మిక శక్తి అధ్యయన నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగంలో దేశంలోని నగర ప్రాంతాలలో నిరుద్యోగ రేటు 6.6 శాతం నుంచి ఎంతకు తగ్గింది?

జ: 6.4%

12. 2024 నవంబర్లో స్విట్జర్లాండ్లో 6వ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కోచ్ ల జీవితకాల సాఫల్య పురస్కారాన్ని (లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు) ఎవరికి బహుకరించడం జరిగింది?

జ : జేన్ ఫిగెరెడో, వైటలిటీ పెట్రోవ్

13. 2024 నవంబర్ లో మహిళల ఆసియా ఛాంపియన్‌షిప్ పోటీలలో గెలుపొందిన మహిళా హాకీ జట్టు ఏ దేశానికి చెందినది?

జ : భారత్

14. స్పెయిన్‌లోని మలగాలో 2024 నవంబర్ లో జరిగిన డేవిస్ కప్ ఫైనల్స్ లో పాల్గొన్న తర్వాత ప్రొఫెషనల్ టెన్నిస్ ఆట నుంచి రిటైర్‌మెంట్ ప్రకటించిన క్రీడాకారుడు ఎవరు?

జ : రఫెల్ నాదల్

15. భారత్ లో జాతీయ నవజాత శిశువుల వారాన్ని ఎప్పుడు నిర్వహిస్తున్నారు?

జ : నవంబర్ 15-21

డా జె వి ప్రమోద్ కుమార్
9490833108

## ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన అనకాపల్లి ఎం.పీ

**అనకాపల్లి (విశాఖ సమాచారమ్):** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ జరిగిన దుశ్చర్యను తీవ్రంగా ఖండించి,మృతులకు సంతాపం తెలియచేశారు.ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్ర మౌళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి ఈరోజు రాత్రి విశాఖలో చంద్రమౌళి పార్థివదేహానికి నివాళులర్పిస్తామని తెలియజేశారు.అనకాపల్లి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు సాయంత్రం ప్రధాన కూడళ్లలో కొవ్వొత్తులు వెలిగించి మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

2nd pages.qxd 4/23/2025 8:53 PM Page 8






## రేటెక్కువైంది.. ఆట తీరు తగ్గింది.. పంత్‌కు 'కెప్టెన్సీ' భారమైందా?

తొమ్మిది మ్యాచుల్లో ఒక్క హాఫ్ సెంచరీ.. మూడేసార్లు డబుల్ డిజిట్ స్కోర్లు.. మరో మూడు డకౌట్లు.. ఇవేవో కొత్త కుర్రాడి గణాంకాలు కాదు. ఐపీఎల్ 18వ సీజన్‌లో 'స్టార్' రిషభ్ పంత్ ప్రదర్శన తాలూకా సాక్ష్యాలు. దూకుడుకు మారుపేరుగా నిలిచే అతడిపై లఖ్‌నవూ 'కెప్టెన్సీ' ఒత్తిడి తెచ్చినట్లుంది.. ఇలాంటి దారుణ ఆటతీరుకు కారణాలేంటో అంచనా వేద్దాం..

ఐపీఎల్ 18 ఎడిషన్‌లో ఇప్పటి వరకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మాత్రమే తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన టీమ్. ఐదు విజయాలు సాధించి.. నాలుగు ఓటములతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇందులో చెన్నైపై లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ (63) సాధించాడు. ఆ మ్యాచ్‌లో తన జట్టు ఓడిపోవడం గమనార్హం. ఇక గుజరాత్‌పై 21 పరుగులే అతడి రెండో అత్యధిక స్కోరు. మిగతా ఆరు మ్యాచుల్లో సింగిల్ డిజిట్ మాత్రమే చేశాడంటే నమ్మగలరా? అందులోనూ మూడుసార్లు 'సున్నా'కే పెవిలియన్‌కు చేరాడు. తాజాగా దిల్లీ క్యాపిటల్స్‌తో పోరులో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడి ఫామ్‌పై మేనేజ్‌మెంట్‌కూ పెద్దగా నమ్మకం లేదనుకోవడానికి ఇదొక ఉదాహరణగా భావించొచ్చని క్రికెట్ పండితుల విశ్లేషణ.



**అత్యంత ఖరీదైన క్రికెటర్..**

ప్రపంచంలోనే ఐపీఎల్ అత్యంత ధనికమైన లీగ్. ఇందులో రిషభ్ పంత్ ఖరీదైన క్రికెటర్. గతేడాది జరిగిన మెగా వేలంలో పంత్‌ను రూ. 27 కోట్లకు లఖ్‌నవూ తీసుకుంది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నికోలస్ పూరన్‌ను కాదని పంత్‌కు సారథ్య బాధ్యతలు దక్కాయి. మరి ఇలాంటి క్రికెటర్ ఎలాంటి ఆటతీరు ప్రదర్శించాలి? గత రెండు ఇన్నింగ్స్‌లు తన స్థాయికి ఏమాత్రం సరితూగవు. రాజస్థాన్‌పై 9 బంతులు ఎదుర్కొని కేవలం మూడే పరుగులు చేశాడు. మరోవైపు పూరన్ మాత్రం విధ్వంసకర ఆటతో అదరొట్టేస్తున్నాడు. అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. పంత్‌తో పోలిస్తే మరే కెప్టెన్ కూడా ఇంతటి దారుణమైన ప్రదర్శన చేయడం లేదనేది కాదనలేని సత్యం. బౌలర్ కమ్ బ్యాటర్ అక్షర్ పటేల్ (174 పరుగులు) కూడా పంత్ (106 రన్స్) కంటే ఎక్కువే పరుగులు చేయడం గమనార్హం.

## ఇంట కూలబడుతున్నారు.. బయట కొడుతున్నారు.. బెంగళూరు ఆటే వేరయా



ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలో దిగిన ప్రతిసారీ అభిమానుల్లో అంచనాలు తారస్థాయిలో ఉంటాయి. ఆ జట్టు ఇప్పటివరకు ఒక్క కప్పు కూడా కొట్టకపోయినా అభిమానుల మద్దతు ఈ సీజన్‌కూ పెరిగిందే తప్పా తగ్గలేదు. ఐపీఎల్ 18వ ఎడిషన్‌లోనూ ఆర్సీబీకి అభిమానులు అదేస్థాయిలో తమ మద్దతు తెలియజేస్తున్నారు. కానీ చిత్రంగా ఆ జట్టు సొంతగడ్డపై సత్తా చాటలేకపోతోంది. ఇప్పటివరకు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ బెంగళూరు ఓడిపోయింది. మరోవైపు బయట మైదానాల్లోకి వెళ్లి ఏకంగా అయిదు మ్యాచ్‌ల్లో గెలిచింది ఆర్సీబీ. ఇంట గెలిచి రచ్చ గెలవడం కాకుండా.. రచ్చే గెలుస్తున్నారు బెంగళూరు వాళ్లు. ఈ సీజన్‌లో మరి ఏ జట్టూ ఇలా బయట మైదానాల్లో ఇన్ని మ్యాచ్‌లు గెలవలేదు.

**ఆ బలం ఎక్కడిది?**

సొంతగడ్డపై బాగా ఆడడం.. వేరే మైదానానికి వెళ్లి ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోవడం బెంగళూరు కి ప్రతి సీజన్లో అలవాటే. కానీ ఈసారి ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. వేరే గడ్డపై రెట్టించిన ఉత్సాహంతో ఆడుతూ ప్రత్యర్థి జట్లను కంగుతినిపిస్తోంది. బయట మైదానాల్లో కలసికట్టుగా ఆడడం.. అటాకింగ్ దృక్పథం బెంగళూరుకి కలిసొస్తుంది. కోల్‌కతా, చెన్నై, పంజాబ్ తదితర మ్యాచ్‌ల్లో ఇదే సూత్రాన్ని ఆ జట్టు అమలుచేసింది. బ్యాటర్లు దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలింగ్‌ను కకావికలం చేస్తే.. బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేశారు. ముఖ్యంగా చెపాక్ స్టేడియంలో సుదీర్ఘకాలం గెలవలేకపోయిన ఆర్సీబీ విజయాన్ని రుచి చూసింది. ఏకంగా 17 ఏళ్ల తర్వాత చెపాక్ కోటను బద్దలు కొట్టింది. రజత్ పాటీదార్, హేజిల్‌వుడ్, లివింగ్‌స్టన్ ఆ జట్టు విజయానికి బాటలు వేశారు.

వీళ్లిద్దరూ పొదుపుగా బంతులు వేయడంతో పాటు కీలక సమయాల్లో బ్రేక్‌లు అందిస్తూ మ్యాచ్‌లను మలుపు తిప్పుతున్నారు. భారీ స్కోర్లు నమోదైన ముంబయితో మ్యాచ్‌లో అయితే కృనాల్ ఒంటిచేత్తో బెంగళూరుని గెలిపించాడు. చివరి ఓవర్లో అతడు 3 వికెట్లు పడగొట్టి ముంబయికి పరాజయాన్ని రుచి చూపించాడు. 10 ఏళ్ల విరామం తర్వాత వాంఖడే మైదానంలో ఆర్సీబీ విజయాన్ని అందుకుంది.

## క్షమించరాని క్రూరమైన చర్య.. ఉగ్రదాడిని ఖండించిన సెలబ్రిటీలు

**హైదరాబాద్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో మంగళవారం ఉగ్రవాదులు తెగబడ్డారు. ప్రకృతి అందాలను చూసి పరవశిస్తోన్న వారిపై పాశవికంగా దాడి చేసి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ పెనువిషాదంపై సినీప్రముఖులు స్పందిస్తున్నారు. దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపం తెలుపుతున్నారు. దీనిపై వీడియో చేస్తూ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కన్నీరు పెట్టుకున్నారు. ఇది మాటలకు అందని విషాదమన్నారు. ఇది క్షమించరాని చర్య అని చిరంజీవి (పోస్ట్ పెట్టారు.

**పర్యాటకులపై పంజా**

28 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఈ దాడి హృదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా. వారి నష్టం తీర్చలేనిది. – చిరంజీవి

బాధితులను చూస్తుంటే నా హృదయం బరువెక్కుతోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. శాంతి కోసం ప్రార్థిస్తున్నా – ఎన్టీఆర్.

ఇది క్షమించరాని చర్య. ఈ ఉగ్ర చర్యపై అందరూ మౌనం వీడండి. వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. వారికి తగినవిధంగా బుద్ధి చెప్పాలి. – సంజయ్‌దత్

ఈ దాడి భయంకరమైనది. అమాయకులను చంపడం చాలా దారుణం. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా – అక్షయ్ కుమార్.

పహల్గాం ఉగ్రదాడి గురించి తెలిసి దిగ్భ్రాంతి చెందాను. నా హృదయం బరువెక్కింది. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అన్యాయం. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల వచ్చే కోపాన్ని అణచివేయలేకపోతున్నా. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. మేమంతా మీ వెంట ఉన్నాం. ఈ బాధ నుంచి కోలుకునే ధైర్యాన్నివ్వాలని దేవుడిని వేడుకుంటున్నా. – జాన్వీ కపూర్



అమాయక పర్యటకులపై జరిగిన పిరికిపంద ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. నాగరిక ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు ఉండకూడదు. ఈ దుర్మార్గపు చర్య ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. **– సోనూసూద్**

పహల్గాం ఎంతో అందమైన ప్రదేశం. అక్కడ జరిగిన ఈ దాడి గురించి తెలిసి నా గుండె పగిలిపోయింది. బాధిత కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా. మృతి చెందిన అమాయకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. – అల్లు అర్జున్.

## కల్కి 2' రిలీజ్ ఎప్పుడు?.. నాగ్ అశ్విన్ ఫన్నీ రిప్లై



**హైదరాబాద్:** ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ' గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో దీని సీక్వెల్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాగ్ అశ్విన్ 'కల్కి 2' రిలీజ్‌పై ఫన్నీ రిప్లై ఇచ్చారు.

'కల్కి 2' ఎప్పుడు రిలీజ్ చేస్తారని అడగ్గా.. "కల్కి'ని 3, 4 గ్రహాలు ఒకే వరుసలో ఉన్నప్పుడు విడుదల చేశాను. దాని సీక్వెల్‌ను 7, 8 గ్రహాలు ఒకే వరుసలోకి వచ్చినప్పుడు రిలీజ్ చేస్తా. వేచి ఉండండి' అని ఫన్నీగా స్పందించారు. ప్రస్తుతం ఆయన రిప్లై వైరల్‌గా మారింది. ఇక ఇటీవల కూడా ఆయన 'కల్కి 2'పై స్పందించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉన్నట్లు చెప్పారు. పార్ట్ 2లో ప్రభాస్ ఎక్కువసేపు స్క్రీన్‌పై కనిపిస్తారని.. ముఖ్యంగా భైరవ, కర్ణ యాంగిల్‌లోనే కథ సాగుందని తెలిపారు. రెండో భాగంలో వీరిద్దరి పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు.

వైజయంతి మూవీస్ పతాకంపై అశ్వనీదత్ 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని నిర్మించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఇందులో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు.

## పేరుకే అందాల అరకులోయ

### డ్రైనేజీ. సిసి రోడ్డు. మంచినీరు. కనీస మౌలిక సౌకర్యాలు శూన్యము?



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** అరకు వేలి నియోజకవర్గం మండల కేంద్రము బి కోలనీ. సి కోలనీ వద్ద పర్య టించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ జిల్లా ఐఏఎస్ అధికారులు కలిసి జనవరినెల 31 నుండి ఫిబ్రవరి 2 వరకు అరకు చలి ఉత్సవాలు పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా చేశారు అరకు ఉత్సవాలు ఎవరికోసం ఎందుకోసం గిరిజనులకు ఏమీ అభివృద్ధి సాధించారని అరకులోయ పట్టణము బి .కొలనీ. సి కోలనీ జెడ్పి కొలని శరభ గూడ .కంట బౌన్స్ గూడ నిస్సానిగుడా. కొండవీటి మొత్తము పట్టణము లో మంచినీరు డ్రైనేజీ సి సి రోడ్లు కనీసం మౌలిక సదుపాయాలు కరువు డ్రైనేజీ వ్యవస్థ లేకపో వడం వలన అరకులోయ పట్టణము దుర్గంధము వెదజల్లుతుంది వీటి మీద అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని అదేవిధంగా వేసవికాలం వచ్చింది మంచినీరు కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు బి కోలనీ వీధిలో నాలుగు బోర్లు మరమ్మతుకు గురి అయింది తక్షణమే మరమ్మత్తు చేపట్టాలని సి కోలనీ జడ్జి కోర్టు దగ్గర బోరింగ్ తీసి ఉన్నారు మోటర్ బిగించడం మానేశారు ఈ వీధిలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వలన చాలా దుర్గంధం వెదజల్లుతుంది దోమలు ఈగలు రోడ్లలో ఎలుకలు తిరుగుతున్నాయి దీనివలన టైపాడ్ మలేరియా డెంగు అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉంది మండల కేంద్రంలోని ఈవిధ పరిస్థితి సమస్యలు ఉంటే గిరిజన మారుమూల ప్రాంతంలో పరిస్థితి ఏ విధంగా ఉంటుంది అని అధికారులకు కాంగ్రెస్ పార్టీ నుండి ప్రశ్నిస్తున్నాము తక్షణమే వివిధ సమస్యలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారు మండల స్థాయి అధికారులు కూటమి ప్రజా ప్రతినిధులు ఇక్కడున్న జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్లు తక్షణమే స్పందించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ కన్నూరి ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు కిల్లో రాజు బాబు నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది ఏపీయూడబ్ల్యూజే మాత్రమే

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ వ సుబ్బారావు



**అనకాపల్లి , (విశాఖ సమాచారమ్):–** జర్నలిస్టుల సమస్యలపై రాజకీయాలకు అతీతంగా పనిచేసే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అన్నారు. బుధవారం స్థానిక న్యూ కాలనీలో ఉన్న రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన ఏపీయూడబ్ల్యూజే ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గ సభ్యుల ప్రాంతీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల హక్కుల కోసం సమస్యల కోసం ఏపీడబ్ల్యూజే నిరంతరం పోరాటం సాగిస్తుంది అన్నారు. యూనియన్ లతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరకు అక్రిడేషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి నీ కలిసి విన్నవించడం జరిగిందన్నారు. అయితే సోషల్ మీడియా కారణంగా ఈ సమస్య పరిష్కారానికి అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. యూట్యూబ్ ఛానల్ లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులకు కూడా అర్హతను బట్టి అక్రిడేషన్లు ఇవ్వాలని సూచించామన్నారు. తమ యూనియన్ను బలహీనపరచాలని కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని అటువంటి శక్తుల ప్రలోభాలకు లొంగవద్దని ఆయన అన్నారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలన్నారు. మే నెలలో ఏపీయూడబ్ల్యూజే 37వ రాష్ట్ర మహాసభ ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ బలోపేతానికి ఒక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అక్రిడేషన్ల మంజూరు విషయమై 38 జీవోను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు అందుకు సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పొందెందుకు అక్రిడేషన్ లు ఎంతైనా అవసరమని దానిని దృష్టిలో పెట్టుకుని అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉత్తరాంధ్రలో అతి శక్తివంతమైన యూనియన్ ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెండోసారి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఐవి సుబ్బారావును అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కార్యదర్శి సోమ సుందర్ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు ఈశ్వరరావు కిషోర్ ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు స్వామి జోగినాయుడు కార్యక్రమ నిర్వాహకులు మల్ల భాస్కరరావు, భీమర శెట్టి గణేష్, ఆళ్ల వెంకటప్పరావు, నూకేష్, సర్వారావు, కొండలరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో అనపర్తి మండలంలో 94 శాతం ఉత్తీర్ణత

### ఎం ఈ ఓ నల్లమిల్లి సత్తిరెడ్డి







**అనపర్తి, (విశాఖ సమాచారమ్):–** అనపర్తి మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితా లలో మొత్తం 556 మంది విద్యార్థులకు గాను 523 మంది విద్యార్థులు 94.06% ఉత్తీర్ణత సాదించారు అనపర్తి ఎంఈఓ నల్లమిల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల పై ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మూడు పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని అన్నారు. ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 240 మందికి గాను 239 మంది విద్యార్థులు (99.58%) ఉత్తీర్ణత సాధించారని అనపర్తి మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల నుండి మండలంలో మొదటి మూడు స్థానాల్లో శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 592 మార్కులతో మొదటి స్థానం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కుతుకులూరు విద్యార్థి 587 మార్కులతో రెండవ స్థానం, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అనపర్తి విద్యార్థిని 584 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి రెండు స్థానాల్లో జి.బి.ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 596 మార్కులతో మొదటి స్థానం, టి ఎ ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 592 మార్కులతో రెండవ స్థానం సాధించారని, ఆయన తెలిపారు.. మండలంలో విభిన్న ప్రతిభావంతులు అయిన 9 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యి 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు మూడు మరియు మిగిలిన పాఠశాలలు ఉత్తీర్ణత శాతం మండల విద్యాశాఖ అధికారులు 1%ఓ%2 అనపర్తి. 73 మందికి 73 మంది లక్ష్మీ నరసాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు పాస్ అయ్యారని అన్నారు.

## వేసవి వేడికి ఏ జీవి మృత్యువాత పడరాదు

- పక్షులు, వన్యప్రాణుల కోసం నీరు అందుబాటులో ఉంచండి
- సుమతీ బాయి, హెడ్ మాస్టర్, కెడిపిఎం హైస్కూల్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వేసవి వేడికి ఏ జీవి మృత్యువాత పడరాదని కెడిపిఎం హైస్కూల్ హెడ్ మాస్టర్ సుమతీ బాయి విద్యార్థులను కోరారు. బుధవారం ఉదయం ఆస్ట్రేలియన్ కాన్సులేట్ సంస్థ, వ్యూస్ ఎన్ జి ఒ నేతృత్వంలో కెడిపిఎం విద్యా సంస్థలో పక్షులు, వన్యప్రాణుల కోసం నీరు అందుబాటులో ఏర్పాటు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. శీతోష్ణస్థితి వేడెక్కడం వలన అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి అన్నారు. కాబట్టి సమస్త జీవరాశి నీ కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి దే అన్నారు. ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని గుర్తించుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యూస్ సంస్థ కో ఆర్డినేటర్ జె రాజేశ్వరి, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com